

టీటీడీ ఛైర్మన్ బీఆర్‌నాయుడుకు శ్రీపద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల ఆహ్వానం


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



ఆదివారం 17 నవంబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 148 పేజీలు 8 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## హాస్టళ్లలో దారుణాలా?

- హైకోర్టు ఆందోళన..మార్గదర్శకాలు జారీ



**అమరావతి-సూర్య వాస్తవం**

రాష్ట్రంలోని జరుగుతున్న ఘటనలపైన హైకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దారుణాలను తక్షణమే కట్టడి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. హాస్టళ్లలో విద్యార్థుల భద్రతతో పాటు, నాణ్యమైన విద్య, వసతులు, భోజనం అందించాలని పేర్కొంది. ఈ మేరకు తీసుకోవాల్సిన చర్యల గురించి మార్గదర్శకాలు జారీ చేసింది. 2013లో హైకోర్టు ముందుకు వచ్చిన ఒక కేసుకు సంబంధించిన తీర్పు సందర్భంగా జస్టిస్ నూనెపల్లి హరినాథ్ ఈమేరకు కొద్దిరోజుల క్రితం ఇచ్చిన ఉత్తర్వులు శనివారం అధికారికంగా అందుబాటులోకి వచ్చాయి. అనంతపురం జిల్లా గుత్తిలోని ఒక సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్‌లో వాచ్‌మెన్‌గా పనిచేసే శంకరయ్య ఒక బాలిక పట్ల అభ్యంతరకరంగా ప్రవర్తించాడు. ఆ బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన అధికారులు

- మిగతా 2లో..

# పది సూత్రాలతో... ఆంధ్ర అగ్రగామి

❖ సోషల్ మీడియా నియంత్రణకు చర్చ జరగాలి

❖ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు తాము పది సూత్రాలతో ముందుకు వెళు తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శనివారం నాడిక్కడ వందేళ్ల హిందుస్థాన్ టైమ్స్ లీడర్షిప్ సమిట్ (హెచ్టిఎల్ఎస్) 22వ ఎడిషన్లో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ హయాంలో తన అరెస్టు, సోషల్ మీడియా, ఎన్‌డిఎ పాలన, అభివృద్ధి తదితర అంశాలపై ప్రధానంగా ప్రస్తావించారు. పేదరిక నిర్మూలనకు, దేశాభివృద్ధికి కూడా ఈ పది సూత్రాలు ఉపయోగపడతాయన్నారు. పిపిపి విధానాలు, ఉపాధి, ఉద్యోగాలు, స్కిల్ డెవలప్‌మెంట్, నదుల అనుసంధానం, అగ్రికల్చర్, లాజిస్టిక్స్ , గ్రీన్ ఎనర్జీ, స్వచ్ఛ భారత్, డీప్ టెక్నాలజీ దేశాభివృద్ధిలో భాగం కావాలన్నారు. దేశ జనాభా నియంత్రణపై ఇప్పుడు చర్చ అవసరమని, ఎక్కువ మంది పిల్లలు ఇప్పుడు అవసరమని చెప్పారు. జనాభా నిర్వహణతో మన దేశం ముందుకు వెళ్లాలన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజాభివృద్ధి ధ్యేయమని చెప్పుకొచ్చారు. కాగా

- మిగతా 2లో..




## కాంగ్రెస్‌కు, బీజేపీకి ఈసీ నోటీసులు

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్లు రాహుల్ గాంధీ, అమిత్ షా చేసిన ప్రసంగాలపై వివరణ ఇవ్వాల్సిందిగా ఎన్నికల సంఘం (ఇసి) శనివారం కాంగ్రెస్, బిజెపి అధ్యక్షులకు నోటీసులు జారీ చేసింది. ఇరువురు నేతల వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా ఉన్నాయని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇసి ఈ నోటీసులు జారీ చేసింది. బిజెపి అధ్యక్షులు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట లోగా ఇసికి వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నెల 6న ముంబయిలో రాహుల్ ప్రసంగిస్తూ 'మహారాష్ట్రకు వస్తున్న అవకాశాలను ఇతర రాష్ట్రాలు దొంగిలిస్తున్నాయ'ని ఆరోపించినట్లు బిజెపి ఇసికి చేసిన ఫిర్యాదులో పేర్కొంది.

- మిగతా 2లో..




## గ్రూప్ 1 అభ్యర్థుల డిమాండ్లపై చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**అమరావతి-సూర్య వాస్తవం**

**గ్రూప్** 1 అభ్యర్థుల డిమాండ్లను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రభుత్వాన్ని కోరారు. గ్రూప్ 2 డిప్యూటీ ఈవో పోస్టుల ఎంపికలో అనుసరించిన 1:100 నిష్పత్తి విధానాన్నే గ్రూప్ 1లో కూడా అనుసరించాలని 'ఎక్స్'లో శనివారం పోస్ట్ చేశారు. 89 పోస్టులకు 1:50 నిష్పత్తి

- మిగతా 2లో..



# చంద్రబాబు సోదరుడు కన్నుమూత

- నేడు నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు

- నివాళులర్పించిన చంద్రబాబు, బాలకృష్ణ, మాజీ సిజెఐ జస్టిస్ ఎన్‌వి రమణ

**హైదరాబాద్-సూర్యవాస్తవం**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమ్ముడు, మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు (72) శనివారం కన్నుమూశారు. గత గురువారం రాత్రి గుండెపోటు రావడంతో గచ్చిబౌలి ఎఐజి ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు చేర్పించారు. అత్యవసర చికిత్స అందించినా ఆరోగ్యం మెరుగుపడలేదు. ఇంట్రా ఎరోటిక్ బెలూన్ పంప్ సపోర్ట్‌తో కూడా ప్రయోజనం లేకపోయింది. ఆరోగ్యం విషమించి శనివారం మధ్యాహ్నం 12.45 గంటలకు తుది శ్వాస విడిచారు. రామ్మూర్తి నాయుడుకు భార్య ఇందిర, కుమారులు సినీ హీరో నారా రోహిత్, గిరీశ్ ఉన్నారు. తమ్ముడి మరణ వార్త తెలిసిన వెంటనే మహారాష్ట్ర పర్యటన రద్దు చేసుకుని ప్రత్యేక విమానంలో శనివారం సాయంత్రం చంద్రబాబు హైదరాబాద్ చేరుకున్నారు. బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా గచ్చిబౌలిలోని ఎఐజి ఆస్పత్రికి చేరుకున్నారు. మంత్రి లోకేష్, బాలకృష్ణ, మాజీ సిజెఐ ఎన్‌వి రమణలతో కలిసి తమ్ముడికి చంద్రబాబు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆదివారం ఉదయం ప్రత్యేక విమానంలో రామ్మూర్తి నాయుడి భౌతికకాయాన్ని నారావారిపల్లెకు తరలించనున్నారు. స్వగ్రామంలోనే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రామ్మూర్తి నాయుడు మృతిపై తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. 1994లో

- మిగతా 2లో..



## 'రాజీవ్ రంజన్ మిశ్రా' కమిటీని స్వాగతిస్తున్నాం

- ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ

**అనంతపురర్-సూర్యవాస్తవం:** ఎస్‌సి వర్గీకరణ విషయంలో రాజీవ్ రంజన్ మిశ్రా ఆధ్వర్యంలోని ఏకసభ్య కమిటీని స్వాగతిస్తున్నామని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. అనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# పది సూత్రాలతో ఆంధ్ర అగ్రగామి

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రం, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం కొనసాగుతూ ఉంటే అభివృద్ధి మరింత వేగంగా చేసే వీలుం టుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల భాగస్వామ్యంతో కూటమి పాలన ఉంటుందన్నారు.

**సోషల్ మీడియాను నియంత్రించాలి..**

దేశంలోసోషల్ మీడియాను నియంత్రించేందుకు చర్చ జరగాలని సిఎం చంద్రబాబు అన్నారు. "ప్రజా స్వామ్యంలో సోషల్ మీడియా పాత్ర దుర్బలంగా మారింది. మహిళలు, రాజకీయ నేతలను అగౌరవ పరిచేందుకు కొందరు క్రిమినల్స్ సామాజిక మాధ్యమాలను వాడుకోవడం ఇప్పుడు అతిపెద్ద సవాలు.

సోషల్ మీడియాలో మమ్మల్ని మాత్రమే కాదు, సొంత తల్లిని, చెల్లిని కూడా బూతులు తిట్టిస్తుంటే, వాళ్లని ఏమనాలి? ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకూడదా? సోషల్ మీడియాలో మహిళలని వేధించే వారిని ఎలా కంట్రోల్ చేయాలి? సోషల్ మీడియాని నియంత్రించేందుకు చర్చ జరగాలి" అని అన్నారు.

**మోడీ సర్కార్‌కు సంపూర్ణ మద్దతు**

ఎన్‌డిఎ ప్రభుత్వానికి, ప్రధాని మోడీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని చంద్రబాబు అన్నారు. 1989 నుంచి టిడిపి దేశ రాజకీయాల్లో ముఖ్యమైన పాత్ర పోషించిందన్నారు. అక్రమ కేసులు పెట్టి 53 రోజులు పాటు వైసిపి ప్రభుత్వం తనను వేధించిందని అన్నారు. చేయని తప్పునకు శిక్ష అనుభవించా నన్నారు. తాను 45 ఏళ్ల పాటు ఎన్నో ప్రజా ప్రయోజన విధానాలు తీసుకొచ్చి, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల కోసమే పని చేశానన్నారు. జైల్లో ఉన్న 53 రోజులు ఎక్కడా తాను నిరుత్సాహపడలేదని, మరింత పట్టుదల పెరిగిందని అన్నారు. ఆ పట్టుదల ప్రజలకు సేవ చేయటానికి ఉపయోగిస్తున్నానని పేర్కొన్నారు.

## హాస్టళ్లలో దారుణాలా?

(మొదటిపేజీ తరువాయి)

అభియోగాలు నిజమని తేలడంతో అతనిని సర్వీసు నుండి తొలగించారు. దీనిని సవాల్ చేస్తూ శంకరయ్య హైకోర్టులో వేసిన పిటిషన్‌పై 13 ఏళ్ల తరువాత ఆయన పిటిషన్‌ను కొట్టివేస్తూ ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా అప్పటి నుండి ఇప్పటి వరకు హాస్టళ్లలో ఎటువంటి మార్పులు లేవని వ్యాఖ్యానించిన ధర్మాసనం, తీసుకోవాల్సిన చర్యలు వివరిస్తూ మార్గదర్శకాలను జారీ చేసింది. గ్రామీణ ప్రాంతాల్లోని హాస్టళ్లలో కూడా విద్యార్థులకు భద్రత కల్పించాలని, నాణ్యమైన విద్య, వసతులు, భోజనం వంటివి అందేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. విద్యార్థులతో స్టాఫ్, టీచర్లు, ఇతరులు ఎవరైనా అనుచితంగా ప్రవరిస్తే చర్యలు కఠినంగా ఉండాలని పేర్కొంది. అటువంటి చర్యలు ఉంటేనే పిల్లల్ని చేర్చేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతారని అభిప్రాయపడింది. తీర్పు కాపీని మహిళ, శిశు సంక్షేమ శాఖకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

**ఈ చర్యలు తీసుకోండి**

హాస్టల్ బిల్డింగ్ చుట్టూ సోలార్ ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. హాస్టల్‌కు తప్పనిసరిగా గేటు ఉండాలి. రాకపోకలు రికార్డు చేయాలి. ఎంట్రన్స్ వద్ద కారిడార్లు, కామన్ ఏరియాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి. అదే సమయంలో సిసి కెమెరాలతో విద్యార్థుల వ్యక్తిగత గోప్యత దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నీటి సదుపాయం తప్పనిసరిగా కల్పించాలి. మరుగుదొడ్లను శుభ్రంగా ఉండేలా చూడాలి. సంక్షోభ సమయాలను ఎదుర్కొనేందుకు బాలికలకు అవగాహన కల్పించాలి. శిక్షణ ఇవ్వాలి. వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం మానసిక వైద్యులను అందుబాటులో ఉంచాలి. ఆడ పిల్లలతో సన్నిహితంగా మెలిగే వారికి లింగ సమానత్వం గురించి అర్థమయ్యేలా చెప్పాలి. స్టాఫ్‌కు ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా అమలు చేయాలి. దుష్ప్రవర్తన, అసభ్య ప్రవర్తన, వేధింపులకు పాల్పడకుండా చూడాలి. అలా ఎవరైనా ప్రవర్తిస్తే తప్పనిసరిగా పోక్సో చట్టం అమలు చేయాలి. పోక్సో చట్టం కింద విధించే శిక్షల గురించి బోర్డులు ఏర్పాటు చేయాలి. సమ వయసున్న విద్యార్థులతో టీమ్స్ ఏర్పాటు చేయాలి. ఉన్నతాధికారులు తరచు తనిఖీలు నిర్వహించాలి.

## కాంగ్రెస్‌కు, బీజేపీకి ఈసీ నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

కాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ నెల 12న ధన్‌బాద్‌లో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలపై తప్పుడు, హానికరమైన, నిందాపూర్వకమైన ఆరోపణలు చేశారని కాంగ్రెస్ ఇసికి ఫిర్యాదు చేసింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు వ్యతిరేకమని, అవి దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని అమిత్ షా నిందలు మోపారంటూ కాంగ్రెస్ పేర్కొంది. కులం, మతం ప్రాతిపదికన ఓటర్లను రెచ్చగొట్టడమే అమిత్ షా ప్రకటన వెనుక ఉన్న ఏకైక ఉద్దేశమని తెలిపింది. ఈ ఫిర్యాదులపై స్పందించిన ఇసి ఇరువురి పార్టీల అధినేతలకు నోటీసులు జారీ చేసింది.

## గ్రూప్ -1 అభ్యర్థుల డిమాండ్లపై చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

అనుసరిస్తే 4,450 మందికి అవకాశం లభించిందని, 1:100 నిష్పత్తి అనుసరిస్తే 8,900 మందికి అవకాశం దక్కుతుందని చెప్పారు. గ్రూప్-2, గ్రూప్-1 పరీక్షల మధ్య సమయం తక్కువగా ఉండటం, సిలబస్ మధ్య వ్యత్యాసం, కొత్త సిలబస్ అని చెప్పినప్పటికీ పాత సిలబస్‌లోనే పరీక్షలు నిర్వహించడం వంటి కారణాలతో నష్టపోయామని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు

## 'రాజీవ్ రంజన్ మిశ్రా' కమిటీని స్వాగతిస్తున్నాం



(మొదటిపేజీ తరువాయి)

శనివారం ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాదిగలకు చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రెండు నెలల గడువులోపే వర్గీకరణ అంశంపై నివేదిక ఇవ్వాలని కమిషన్‌ను కోరిన అంశాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఎస్‌సి వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా ఎంఆర్‌పిఎస్ చేస్తోన్న ఉద్యమానికి సుప్రీం కోర్టు ద్వారా సామాజిక న్యాయం జరగడం హర్షనీయమన్నారు. ఎస్‌సి వర్గీకరణ అంశంలో ఎన్ని అడ్డంకులు, అవరోధాలు ఎదురైనా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయం ఎంఆర్‌పిఎస్ ఉద్యమంలో అమరులకు, శ్రమ జీవులకు, మీడియాకు దక్కుతుందన్నారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకె విశ్వనాథ్, ఎంఇఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లప్పగారి గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యులు సాకె అమర్నాథ్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్, మాదిగ మహిళ సమాఖ్య నాయకులు స్వతంత్ర కుమారి, కొమ్మూరి సునీత తదితరులు పాల్గొన్నారు.

## జార్ఖండ్‌లో ఘోర ప్రమాదం

- వధూవరులు సహా ఏడుగురు మృతి



(మొదటిపేజీ తరువాయి)

**రాంఛీ-సూర్య వాస్తవం:** జార్ఖండ్‌లో శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నూతన వధూవరులతో సహా ఏడుగురు చనిపోయారు. డెహ్రాడూన్-నైనిటాల్ హైవేపై ధాంపూర్ అగ్నిమాపక కేంద్రం సమీపంలో శనివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో పెళ్లి బృందంతో వెళ్తున్న టెంపో.. మరో కారును ఢకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు జిల్లా ఎస్‌పి అభిషేక్ తెలిపారు. ప్రమాద ధాటికి టెంపోలోని ప్రయాణికులు కిందపడిపోయారని, ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారని ఆయన చెప్పారు. తీవ్రంగా గాయపడిన టెంపో డ్రైవర్ అజబ్ సింగ్ ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో చనిపోయారని తెలిపారు. కాగా కారులో ప్రయాణిస్తున్నవారిలో ఇద్దరు గాయపడినట్లు ఎస్‌పి చెప్పారు. మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు.

## చంద్రబాబు సోదరుడు కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

టిడిపి తరఫున చంద్రగిరి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నారా రామ్మూర్తినాయుడు అంత్యక్రియలకు రాజకీయ, సినీ ప్రముఖులు తరలిరానున్న నేపథ్యంలో నారావారిపల్లెలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.




## టీటీడీ సత్రాలపరిశీలన

**తిరుపతి-సూర్య వాస్తవం:** తిరుమల తిరుపతి దేవస్థానం గోవింద రాజుల 2, 3, సత్రలు పరిశీలన చేసిన తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మకర్త మండల సభ్యులు జి. భాను ప్రకాష్ రెడ్డి, బిజెపి బృందం. ఈ సందర్భంగా భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సత్రలు కు మరమ్మత్తులు పేరుతో 2016 సం .లో 10,కోట్ల రూపాయల ఖర్చ చేశారన్నారు. ఈ సత్రములకు కాలపరిమితి ముగిసినది అని గత ధర్మకర్త మండల అధ్యక్షులు, అధికారులు రాజకీయ కోణంలో 500 కోట్ల రూపాయలతో కమీషన్లు కు 10,నుంచి 15 % కక్కుర్తి పడి వాళ్లు కు కావలసిన కాంట్రాక్టర్ల కి ఇచ్చినారు, ఈ అవినీతిపైన అక్రమాల పైన ఈనెల 18వ తేదీన జరగనున్న టిటిడి ధర్మకర్త మండలి సమావేశంలో చర్చించి , అలాగే గత



ధర్మకర్త మండలి తీసుకున్న అనాలోచితమైన నిర్ణయాలు పై చర్యలు తీసుకోవడానికి ధర్మకర్త మండల సభ్యుల తో ఒక కమిటీ వేసి తగిన చర్యలు తీసుకొని భక్తులకు తెలపతమని భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. పై కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార పతినిధి సామంచి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొనగంటి భాస్కర్, బిజెపి తిరుపతి అసెంబ్లీ కన్వీనర్ అజయ్ కమార్, బిజెపి జల్లా ప్రధాన కార్యదర్శి టి డి వర ప్రసాద్, బిజెపి నాయకులు గవ్వల అశోక్, సుబ్బు యాదవ్, జీవన్ రాయల్, దయా,తేజు, అయ్యప్ప, కిట్టు రాయల్, తదితరలు పాల్గొన్నారు.

## ఇళ్లు ఇవ్వకుండానే ఈఎంఐలు

- 'టిడ్కో'పై సభలో చర్చ.. విచారణ జరిపిస్తాం
- మంత్రి నారాయణ

**అమరావతి-సూర్య వాస్తవం:** టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకముందే ఇఎంఐల కోసం నోటీసులు అందుతున్నాయని శాసనసభలో పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలు, కాంట్రాక్టర్ల ఇబ్బందులు తదితర అంశాలపై చర్చ జరిగింది. చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు ఈ అంశాన్ని ప్రస్తావించారు. బ్యాంకర్లు నోటీసులు ఇస్తుండటంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. బ్యాంకర్లతో ప్రభుత్వం సంప్రదింపులు జరిపి లబ్ధిదారులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్లకు రహదారులు, విద్యుత్, మంచినీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రవాణా సౌకర్యం కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చర్చకు జవాబుఇచ్చిన మంత్రి నారాయణ గత ప్రభుత్వ హయాంలో టిడ్కొ ఇళ్ల నిర్మాణంలో చోటుచేసుకున్న అవినీతిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. చర్చను తొలుత బిజెపి శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు ప్రారంభించారు. వైసిపి హయాంలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోగా, నానా రకాలుగా ఇబ్బందులు పెట్టారని విమర్శించారు. అప్పులు తీసుకొచ్చి



గృహనిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని చెప్పారు. ఈ కారణంగానే రాష్ట్రవ్యాప్తంగా 43 మంది ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జివి ఆంజనేయులు మాట్లాడుతూ బ్యాంకులు రుణ వసూళ్ల కోసం లబ్ధిదారులపై ఒత్తిడి చేస్తున్నాయని చెప్పారు. విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ మాట్లాడుతూ మాజీ సిఎం వైఎస్ జగన్ తన హయాంలో 1.20లక్షల ఇళ్లను రద్దు చేశారన్నారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం 6 నుంచి 10 శాతం లంచాలు తీసుకుని అప్పట్లో కాంట్రాక్టులు ఇచ్చిందన్నారు. అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు జియో ట్యాగింగ్ చేయాలని, రుణాలను రీషెడ్యూల్ చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బ్యాంకర్లతో ప్రభుత్వం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలన్నారు. భీమవరం ఎమ్మెల్యే రామాంజనేయులు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, రాజమండ్రి రూరల్, కొవ్వూరు, ఆధోని, ఆముదాల వలస, తాడేపల్లి గూడెం, గుడివాడ ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ముప్పిడి వెంకటేశ్వరరావు, వి.పార్థసారధి, కూన రవికుమార్, బొలిశెట్టి శ్రీనివాస్, వెనిగండ్ల రాము చర్చలో పాల్గొన్నారు.

**అక్రమార్కులను వదలం : మంత్రి పొంగూరు నారాయణ**

టిడ్కో ఇళ్ల నిర్మాణంలో అక్రమాలకు కారణమైన వారిని ఎవరినీ వదిలేది లేదని రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లబ్ధిదారుల ఎంపిక, బ్యాంకులకు డిడిల చెల్లింపుల్లో జరిగిన అక్రమాలపై దర్యాప్తునకు ఆదేశిస్తున్నట్లు చెప్పారు. 2014-19లో కేంద్రం నుంచి 7లక్షల 1481 ఇళ్లకు అనుమతులు తీసుకున్నామని, ఇందులో 5లక్షల ఇళ్లు నిర్మించేందుకు పాలనాపరమైన అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం 2,62,216 ఇళ్ల మంజూరును రద్దు చేసిందన్నారు. కాంట్రాక్టర్లకు రూ.540 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. టిడ్కో ఇళ్లకు మౌలిక వసతుల కోసం రూ.5,200 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినట్లు మంత్రి తెలిపారు.

## మండల సర్వసభ్య సమావేశం

**చింతకొమ్మదిన్నె – సూర్యవాస్తవం:** నేడు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కులాయి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులతో పాటు, అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

## సమస్యలు పరిష్కరించుకుంటే సమ్మె



**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం:** ప్రభుత్వం సమస్యలు పరిష్కరించక పోతే ఈ నెల 25 నుంచి సమ్మెకు దిగుతామని 108 సిబ్బంది శనివారం నిమ్మనపల్లెలో ఏఎస్ఐ భాషాకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం సర్వీస్‌ను టెండర్స్ లేకుండా డైరెక్టుగా రన్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే 25 నుంచి సమ్మె చేయాలని నిర్ణయించామని ముక్తకంఠంతో తెలిపారు. అనంతరం పళ్ళు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను నిమ్మనపల్లె ఏఎస్ఐ బాషా, ఎంపీడీవోకు అందజేశారు.

## విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



**చింతకొమ్మదిన్నె – సూర్య వాస్తవం:** 57 వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం చింతకొమ్మదిన్నె శాఖ గ్రంథాలయంలో జరిగే వారోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి ఆధ్వర్యంలో 6,7 తరగతి విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గంగాధర్ రెడ్డి, గురయ్యా, గ్రంథాలయ అధికారి ఇబ్రహీం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా
## లోక్ అదాలత్ విజయవంతం చేయండి



మదనపల్లె – సూర్య వాస్తవం: జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మదనపల్లె ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వరనాయక్ కోరారు. శనివారం స్థానిక పోలీసులు, న్యాయవాదులతో ఏడిజే కోర్టు ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిసెంబర్ 14న నిర్వహించ బోతున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఇందుకోసం పోలీసులు న్యాయవాదులు సమిష్టిగా సహకరించాలని న్యాయ మూర్తి తెలిపారు.

## స్కూటర్ ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం:** కోళ్ల బైలు రోడ్డులో గుర్తు తెలియని స్కూటర్ ఢీకొని ఓ వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుని కుటుంబీకుల కథనం మేరకు వివరాలు .. మదనపల్లె మండలం, కోళ్లబైలు రోడ్డు, నీరుగట్టువారిపల్లె సమీపంలో శనివారం ఉదయం ఓ గుర్తు తెలియని బైకు వేగంగా వచ్చి రోడ్డు పక్కన నిలబడి ఉన్న వృద్ధుడు మోడెం పెద్దన్న (70)ని ఢీకొని వెళ్లిపోయాడు. ఈ ప్రమాదంలో కాళ్లు చేతులు విరిగి తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని స్థానికులు గుర్తించి వెంటనే మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమంగా మారడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. కుటుంబీకులు వెంటనే బాధితుడిని తిరుపతి రుయాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా సిఐ కళా వెంకటరమణ తెలిపారు.

## పురుగుమందు తాగి
## యువకుడు ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం:** ప్రియురాలు తన పరువు తీసిందని ఓ యువకుడు విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసులు శనివారం సాయంత్రం తెలిపారు. మదనపల్లె పట్టణం ఇసుక నూతిపల్లెకు చెందిన శ్రీనివాసులు (40) అదే ప్రాంతానికి చెందిన తన ప్రియురాలి వద్ద కొంత నగదును అవసరాల కోసం తీసుకున్నాడు. ఆ నగదు తిరిగి ఇవ్వలేదని ప్రియురాలు పది మందిలో పరువు తీసింది. దీంతో తీవ్ర మనస్తాపంతో శ్రీనివాసులు ఇంట్లో ఉన్న విషం తాగి ఆత్మ హత్యాయత్నం చేసాడు. గమనించిన కుటుంబీకులు అతడిని వెంటనే మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ప్రాణాపాయం తప్పి కోరుకుంటున్నాడు ఘటనపై తాలూక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కళా వెంకటరమణ తెలిపారు.

## మెగా ఉచిత వైద్య శిబిరం

**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నేడు మెగా ఉచిత వైద్య శిబిరం నలంద స్కూల్ నందు నిర్వహిస్తున్నట్లు మానవతా చైర్మన్ ఏ.ఎస్ బాలసుబ్రమణ్యం,మానవతా కేంద్ర కమిటీ సభ్యులు వై.ప్రసాద్ యాదవ్, కన్వీనర్ యన్ శంకర్ రెడ్డి మానవతా మండల అధ్యక్షుడు డాక్టర్ షఫీ నాయక్,జిల్లా కమిటీ నాయకులు ఏ. శివయ్య, రామచంద్ర లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ రాయచోటి మరియు ధన్వి నారాయణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కోనంపేట వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరం మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య శిబిరం నందు స్త్రీ సమస్యలు, ప్రసూతి, జనరల్ మెడిసిన్, దంత మరియు చిన్నపిల్లల వైద్య నిపుణులు, కిళ్ళు ఎముకల నిపుణులు పాల్గొంటారని, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉంటారని, బీపీ మరియు షుగర్ పరీక్షలు ఉచితంగా చేయబడునని ఉచిత మందులు ఇస్తారన్నారు. ఈ అవకాశాన్ని లక్కిరెడ్డిపల్లి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# రాయలసీమ అభివృద్ధి కోసం ఐక్యంగా ఉద్యమించండి




**మైదుకూరు – సూర్య వాస్తవం:** రాయలసీమ హక్కుల దినోత్సవం సందర్భంగా ఈ రోజు రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్లో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి రమణ మాట్లాడుతూ రాయలసీమ వెనుకబాటు తనానికి, అభివృద్ధి చెందకపోవడానికి ప్రధాన కారణం ఇప్పటివరకు రాయలసీమ జిల్లాల నుంచి అసెంబ్లీకి, పార్లమెంటుకు ఎన్నికైనటువంటి ప్రజాప్రతినిధులే కారణమని రమణ అన్నారు. 1953 వ సంవత్సరం మద్రాస్ నుంచి విడిపోయి కర్నూల్ రాజధానితో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడితే, 1956 వ సంవత్సరం తెలంగాణతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పాటుతో రాయలసీమ కర్నూల్ రాజధాని కోల్పోయి నష్టం పోవడం జరిగింది. రాజధాని హైదరాబాద్ తో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుతో రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రులు 80 శాతం రాయలసీమ జిల్లాల నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులైన నిధులన్నీ కూడా రాజధాని హైదరాబాదుకు, కోస్తాంధ్ర ప్రాంతానికి సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగింది. పాలించిన వారు రాయలసీమ ప్రతిజిల్లా నుంచి ఉన్న నిరుద్యోగ యువత ఉపాధి కోసం పరిశ్రమల పరంగా గాని, రైతుల సాగునీటి ప్రాజెక్టుల పరంగా గాని ఏ జిల్లాకు కూడా నిధులు కేటాయించి అభివృద్ధి చేయలేదు. మళ్లీ ఇప్పుడు తెలంగాణ నుంచి విడిపోయి ఆంధ్ర తో కలిసి రాయలసీమ ప్రాంతం ఆంధ్ర రాష్ట్రం గాఏర్పడిన తర్వాత కూడా రాష్ట్రాన్ని ముఖ్యమంత్రిగా పాలించేది రాయలసీమ జిల్లాల నుంచి ఎంపికైన వారైనా ఈ 13 సంవత్సరాల కాలంలో నిధులన్నీ కూడా రాజధాని అమరావతికి, మరో ప్రాంతం విశాఖపట్నంకు, సాగునీటి ప్రాజెక్టు అయిన పోలవరం కు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారు తప్ప రాయలసీమ ప్రాంతంలో ఏ నగరాన్ని కానీ, నిరుద్యోగ యువతకు పరిశ్రమ గాని , ఏ సాగునీటి ప్రాజెక్టు పూర్తి కోసం లేదా నూతన ప్రాజెక్టు కోసం నిధులు కేటాయించి అభివృద్ధి కోసం పాటుపడడం లేదు. కావున ఇప్పటికైనా రాయలసీమ ప్రాంతంలోని ప్రజలు ,మేధావులు ,రైతులు ,నిరుద్యోగులు రాజకీయాలకు అతీతంగా రాయలసీమ హక్కుల కోసం, అభివృద్ధి కోసం ఉద్యమించాలని రైతు సేవాసమితి కోరుచున్నది. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ నియోజకవర్గ నాయకులు జి. శ్రీనివాసులు, కె. రామ్మోహన్, చొక్కము. సంజీవ రాయుడు, షామీర్ భాష, పిండి మిషన్ సుబ్బరాయుడు, మూలే రామాంజనేయరెడ్డి, కోటయ్య గారి గుర్రప్ప పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్
# ప్రధాన కార్యాలయంను అమరావతికి తరలించొద్దు



**మైదుకూరు – సూర్య వాస్తవం:** రాయలసీమలోని నాలుగు జిల్లాలతో పాటు నెల్లూరు ఒంగోలు జిల్లాలకు ప్రధాన కేంద్రంగా వైయస్సార్ జిల్లా కేంద్రంలో ప్రగతి పథంలో నడుస్తున్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం అమరావతికి తరలించాలనుకోవడం సహేతుకం కాదని వైసీపీ నేత ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తపరుస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయమై పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖాజీపేట మండలం దుంపలగట్టు గ్రామంలో రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ.. వైయస్సార్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయానికి విమాన రైలు బస్సు సౌకర్యాలు అణువుగా ఉన్నాయని, సొంత భవనం కలిగి ఉండటంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో 40 శాఖలకు పైగా సొంత భవనాలు కలిగి ఉన్నాయని, వ్యాపారంలో రుణాల మంజూరులో, డిపాజిట్లు సేకరణలో నిరర్థక ఆస్తులు వసూలు( ఎన్ పీఏ) లో అగ్రగామిగా ఉన్న ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించాలనుకోవడం ప్రజా రైతాంగా ఉద్యోగ వ్యతిరేక చర్యగా ఆయన అభివర్ణించారు. ఇప్పటికే రాయలసీమలోని వైఎస్ఆర్ జిల్లాలో ఉన్న కొప్పర్తిలో ఎంఎస్ఎమ్ఈ టెక్నాలజీ సెంటర్ ను, కర్నూలులో ఉన్నటువంటి లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ కార్యాలయాలను అమరావతికి తరలించాలన్న చంద్రబాబు సర్కారు రాయలసీమలో కూటమి పార్టీలకు ఓట్లు సీట్లు ఇచ్చిన రాయలసీమ వాసుల పట్ల ఎందుకు కక్ష విపక్ష అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రతిదానిలో వెనుకబడిన సీమ పట్ల కూటమి సర్కార్ చర్యలు గోరుచుట్టు పై రోకలి పోటులా పరిణమించాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. 1975లో గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను కల్పించాలన్న ఉద్దేశంతో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు చట్టం తేవడం వల్ల దేశంలోని పలు గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ బ్యాంక్‌లు ప్రారంభించడం జరిగిందన్నారు. కాలానుగుణంగా ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మార్పులకు అనుగుణంగా గ్రామీణ బ్యాంకులను గణ నీయంగా తగ్గించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులతో పాటు మిగిలిన గ్రామీణ బ్యాంకులను కూడా జాతీయం చేయబడిన కెనరా బ్యాంకు లో విలీనం చేయడం ద్వారా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయంను అమరావతికి తరలించడంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారని రెడ్యం వివరించారు.

# దోమ లార్వాలను నిర్మూలించాలి



చింతకొమ్మదిన్నె – సూర్య వాస్తవం: ప్రజల ఆరోగ్యంపై వివిధ రకాలైన క్రిమి కీటకాలు దాడిచేసి అనారోగ్యంపాలు చేస్తూఉంటాయని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. శనివారం మండలంలోని చింతకొమ్మదిన్నె సమీపంలో గల నీటి కుంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీటక జనితవ్యాధులైన డెంగీ మలేరియా మొదలైనవి ప్రమాదకరం ఉన్నారు. ఈ వ్యాధులకారణంగా తరచూ మరణాలు కూడా సంభవిస్తూ ఉంటాయని. ఈ వ్యాధులను వ్యాపింపచేయడంలో దోమలు ప్రధానపాత్ర పోషిస్తూ ఉంటాయన్నారు. ఈ దోమలను వివిధ దశల్లో నియంత్రిచడం కోసం ప్రభుత్వం వివిధ పద్దతులను అవలంబిస్తూ ఉంటుంది. అందులో నిల్వవున్న నీటికుంటలలో పెరిగే దోమలార్వాలను నిర్మూలించడం ద్వారా దోమలయొక్క పెరుగుదలను అరికట్టవచ్చన్నారు. ఈ విధానంలో క్రిమి సంహారక మందులను ఉపయోగించ కుండా దోమలార్వాలను భుజించి జీవించే గంబూషియా చేపలను నిల్వవున్న నీటికుంటలలో వదలడం ద్వారా జీవనియంత్రణ పద్దతిలో నిర్మూలించ వచ్చున్నారు. ఈ దోమలార్వా జీవనియంత్రణ పద్దతిలో భాగంగా తనతో పాటు జిల్లా మలేరియా అధికారి పి.మనోరమ సంయుక్తంగా చింతకొమ్మదిన్నె గ్రామ మొదలులోగల నీటికుంటను పరిశీలించి అందులో గంబూషియా చేపలను వదలడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ దోమ లార్వాలను నియంత్రించడానికి ఈ జీవ నియంత్రణ విధానం సురక్షితమైనదని ప్రజలు వ్యాధులపట్ల వాటి వ్యాప్తిపట్ల అవగాహన ఏర్పరచుకొని అనారోగ్యానికి దూరంగా ఆరోగ్య జీవనానికి దగ్గరగా జీవించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాఘవేంద్ర. జిల్లా సహాయ మలేరియా అధికారి జి. వెంకటరెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి మురళీధర్ మరియు స్థానిక ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

# ఆలయంలో క్షుద్ర పూజలు చేస్తున్న వైసీపీ నేతలు అరెస్ట్





**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం:** తంబళ్లపల్లె నియోజకవర్గంలోని బి.కొత్తకోటలో రాత్రి గుడిలో గుప్త నిధులకోసం క్షుద్ర పూజలు నిర్వహించిన ఇద్దరు వైసీపీ నాయకులను అరెస్ట్ చేసినట్లు శనివారం మదనపల్లె డీఎస్పీ కొండయ్య నాయుడు తెలిపారు. డీఎస్పీ మీడియాకు తెలిపిన వివరాల మేరకు.. బి కొత్తకోట మండలం పప్పి రెడ్డిగారి పల్లికి సమీపంలోని అడవిలో ఉన్న ఓ ప్రముఖ పురాతన ఆలయంలో గుప్త నిధుల కోసం క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందిందని డిఎస్పీ తెలిపారు. వెంటనే సీఐ రాజారెడ్డి సిబ్బందితో వెళ్లి ఆలయంలో క్షుద్ర పూజలు నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారణ అనంతరం కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. అరెస్టైన వారిలో ఒకరు మదనపల్లె చిన్నపిల్లల ఆస్పత్రి వైద్యుడు ఏ.వీ సుబ్బారెడ్డి కాగా మరొకరు కదిరికి చెందిన వజ్ర భాస్కరరెడ్డి ఉన్నారు. బి.కొత్తకోట మండలంలోని అటవీ ప్రాంతంలో ఉన్న ఓ పురాతన ఆలయంలో పూజలు నిర్వహించగా అరెస్టుచేశామని తెలిపారు.

# ప్రజలు అవసరాలకే ఇసుక వినియోగించుకోవాలి

**- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి**




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రజలు వారి అవసరాల కోసమే ఇసుక వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఉచిత ఇసుకను ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు తీసికొని వెళ్లవచ్చునని, జేసిబిల ద్వారా ఇసుక డంప్ చేయరాదని, ఈ విషయమై త్వరలోనే ఉత్తర్వులు వస్తాయని వివరించారు. ప్రజలు వారి అవసరాల వరకు ఉచిత ఇసుక తీసుకొని వెళ్లవచ్చునని తెలిపారు. పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమ దోపిడికి గురైందని, అందుకే ఈ ప్రభుత్వంలో అవసరాన్ని బట్టి ఉచిత ఇసుక ప్రజలకు అందిస్తున్నామని, లారీల్లో టిప్పర్ లలో ఇతర ప్రాంతాలకు ఇసుక తరలించరాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగానే ప్రస్తుత ప్రభుత్వానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని జగన్ అప్పుల కారణంగా ఇప్పుడు ప్రభుత్వం ఇంకా కోలుకోలేదన్నారు. బడ్జెట్ లో 9 లక్షల కోట్లు అప్పులు తేలాయని విమర్శించారు. ప్రొద్దుటూరులో అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయని మైదుకూరు రోడ్డు, ఎర్రగుంట్ల బైపాస్ రోడ్లు వెడల్పు చేస్తున్నామని వివరించారు. మరో 2 సంవత్సరాలలో ప్రొద్దుటూరు ను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రొద్దుటూరు లోని ప్రధాన 4 కాలువలు సర్వే జరుగుతున్నాయని, ఆక్రమణల కూడా త్వరలో తొలగిస్తామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో కక్ష్య సాధింపు చర్యలు ఏటువంటి ఉండవని తెలిపారు. హౌసింగ్ పథకం చర్చకు వచ్చిందని, వందల కోట్ల రూపాయల ప్రజా ధనం వృధా అయ్యింది, దోచుకోవటమే తప్ప పథకం పూర్తిగా అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరు లో గ్రంథాలయం మూసివేత..!

**- ఇబ్బంది పడుతున్న పాఠకులు**




**దువ్వూరు - సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన దువ్వూరు లో దాదాపు నెల రోజుల నుండి మూసివేయడంతో ఇటు విద్యార్థులు, అటు పాఠకులు ఎక్కడికి వెళ్లి చదువుకోవాలో అర్థం కాలేని పరిస్థితుల్లో ఉన్నామని తెలుపుతున్నారు. ఇక్కడ పనిచేస్తున్న గ్రంథాలయ అధికారి సందీప్ అనారోగ్య కారణంగా మెడికల్ లీవ్ పెట్టినట్లు గ్రంథాలయం వాకిలికి నోటీసు అంటించారు. మూసివేశామంటూ ఒక బోర్డు తగిలించారే తప్ప అలానే ఎన్ని రోజుల నుండి ఎన్ని రోజుల వరకు సెలవు పెట్టింది తెలపలేదు. జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ అమీరుద్దీన్ ఫోన్ ద్వారా వివరణ కోరగా నవంబర్ 22 రెండో తేదీ వరకు సెలవులో ఉన్నారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా స్టాఫ్ తక్కువగా ఉన్నారని 22 తర్వాత దువ్వూరు గ్రంథాలయ అధికారి సందీప్ మళ్లీ లీవ్ పెట్టుకుంటే వేరే వారిని ఇన్చార్జిగా నియమిస్తామని ఆయన తెలిపారు. దువ్వూరు మండలంలో ఎక్కువ పాటకులు గ్రంథాలయానికి వెళతారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రంథాలయం తెరిపించాలని స్థానిక ప్రజలు, విద్యార్థులు, పాఠకులు కోరుతున్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారులకు సంస్మరణ నివాళి




**చెన్నూరు - సూర్య వాస్తవం:** గ్రంథాలయంలో 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగాశనివారం గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, గాడి చర్ల హరి సర్వోత్తమరావు, ఎస్ ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు చెన్నూరు హై స్కూల్ (బాలుర) ప్రధానోపాధ్యాయులు ఏ. పద్మనాభం ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రాజుల కాలంలో మరియు బ్రిటిష్ వారి పరిపాలన కాలంలో కేవలం గ్రంథాలయాలు వారి కోసమే ,వారికి మాత్రమే పరిమితం అని ప్రజలకు అందుబాటులో లేవని చెప్పారు. కాలక్రమేణ గ్రంథాలయాలు ప్రజల కోసం అందుబాటులో ఉండాలని గాడిచర్ల సర్వోత్తమరావు, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం తదితర ఉద్యమకారులు చేసిన కృషి ఫలితముగా నేడు ప్రతి గ్రామానికి గ్రంథాలయాలు వెలిశాయని వారి జీవిత చరిత్రను గురించి గ్రంథాలయ పాఠకులకు వివరించారు .ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు ఆర్ రంగనాయకులు గారు మరియు బీడీసీ నిర్వాహకురాలు ఎ. అరుణకుమారి పాల్గొన్నారు. అనంతరం గ్రంథాలయ అధికారి కే. హరి కృష్ణ గ్రంథాలయ ఉద్యమకారుల జీవిత చరిత్రల గురించి పాఠకులకు, విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు



ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం: కేవలం 100 రూపాయిల పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ? 5,00,000 రూపాయిల బీమా ను అందిస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ అన్నారు. శనివారం ప్రొద్దుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక శ్రీనివాసనగర్ వీధిలో పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ? 100 రూపాయిల పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ? 5,00,000 రూపాయిల బీమానే కాకుండా సభ్యత్వ కార్డ్ వున్న వ్యక్తి చనిపోతే చనిపోయిన రోజే అంత్యక్రియల నిమిత్తం ? 10,000 అందిస్తూ, కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సహాయం అందించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువ సేవా సమితి ఉపాధ్యక్షుడు సిజె. వెంకట సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ మైనారిటిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబుబ్ బాష, కడప పార్లమెంటరీ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సుబ్బరాజు, తెలుగు యువత నాయకులు సిజె.సమర, ఎన్.సంజీవ్, అభిమానులు రహంతుల్లా, గౌస్ లాజం, షర్ఫుద్దీన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన




**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** ఆహార సంరక్షణ ఫుడ్ ప్రాసెసింగ్ పై అవగాహన నైపుణ్యం కలిగి ఉండాలని కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లి వెంకటేశ్వర బేకరీ నందు విద్యార్థులకు సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో టైం సెంటర్ ఫర్ లర్నింగ్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఫుడ్ ప్రాసెసింగ్ పై వృత్తి విద్యా ఉపాధ్యాయురాలు వీర పద్మజ విద్యార్థులకు అవగాహన కల్పించారు. బేకరీలో తయారు చేయు పదార్థాలు,కేకులు వంటి వంటల తయారీల పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులకు అవగాహన కల్పించడంతో వారిలోని నైపుణ్యాలతో వారికి మంచి అవకాశాలు కల్పించవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను స్మరించుకోవడం మన ధర్మం



**పులివెందుల - సూర్య వాస్తవం:** గ్రంథాలయాల స్థాపన కోసం పోరాడిన ఉద్యమకారులను స్మరించుకోవడం మన ధర్మం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రంథాలయా ల కోసం శ్రమించిన ఎన్ ఆర్ రంగనాథన్, పోతురు నాగభూషణం, వెంకట రమణయ్య కృషి మరువలేనిదన్నారు. గ్రంథాలయ అధికారి కిరణ్ కుమార్, డ్రాయింగ్ టీచర్ శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు



**దువ్వూరు - సూర్య వాస్తవం:** రాష్ట్ర వైద్యశాఖ ఉత్తర్వుల మేరకు, మండల వైద్యాధికారుల ఆధ్వర్యంలో 6నెలల నుంచి 5 సంవత్సరాలు లోపు పిల్లలకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చిన్న సింగనపల్లె సచివాలయ సిహెచ్ఓ హరిచందన, ఏఎన్ఎం తులసి కుమారి లు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్న సింగనపల్లె సచివాలయ పరిధిలో అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి చిన్నపిల్లలకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ హరిచందన, ఏఎన్ఎం తులసి కుమారి లు మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ్(ఆర్బీఎస్కే)లో భాగంగా 6 నెలల బాలల నుంచి 5 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలకు 44 ఆరోగ్య సమస్యలకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు (బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష) చేస్తున్నట్లు తెలిపారు. పిల్లల బరువు ఎత్తు చుట్టుకొలత వంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**చెన్నూరు - సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి రెండు గంటల వరకు చెన్నూరు కు చెందిన పూసపాటి రాజేశ్వరి. పూసపాటి ఆనంద్ కుమార్ వారి ఆధ్వర్యంలో కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే ప్రత్యేక కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు శనివారం నిర్వాహకులు తెలిపారు పుష్పగిరి కంటి వైద్య నిపుణులు వివిధ రకాల కంటి పరీక్షలు నిర్వహిస్తారు. కంటి పరీక్షలు అనంతరం అవసరమైన వారికి కడప పుష్పగిరి కంటి ఆస్పత్రిలో ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచిత భోజనం వసతితోపాటు ఉచిత మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చేవారు ఆరోగ్యశ్రీ కార్డు ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని చెన్నూరు మండల ప్రజలు చెన్నూరు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**సిద్దవటం - సూర్యవాస్తవం:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో బాగంగా శనివారం సిద్దవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించామని గ్రంథాలయ అధికారిణి లక్ష్మి నారాయణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథ్, పోతూరి నాగభూషణం, ఐఎన్జి వెంకట రమణయ్య లకు స్థానిక జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం శ్రీరాములు చేతుల మీదుగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరికొండయ్య, రామలింగారెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనలంద విద్యార్థులకు బహుమతులు




**సిద్దవటం - సూర్యవాస్తవం:** బాలల దినోత్సవం పురస్కరించుకొని కడప బాలోత్సవం కమిటీ నవంబర్ 9 వ తేదీన విద్యార్థులకు వ్యాసరచన మరియు పద్యాలాపన, నాటక రంగ పద్యాలు నిర్వహించారు. అందులో భాగంగా నవంబర్ 15 వ తేదీన ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ లో బహుమతుల ప్రధానోత్సవంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అందులో శ్రీనంద పాఠశాలకు చెందిన విద్యార్థులు మత్తు పదార్థాలు, యువత పై ప్రభావము అలాగే రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులు వేసిన ధారావాహికం అతిథులను మరియు ప్రేక్షకులను ఆలోచింపజేసే విధంగా అద్భుతంగా చేశారు. ఈ సందర్భంగా శ్రీనలంద విద్యార్థులకు బహుమతులను కడప మున్సిపల్ కమిషనర్ కే మనోజ్ రెడ్డి, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు మూల మల్లికార్జున రెడ్డి, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వీర ప్రకాష్ రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ డిఇఓ నాగముని రెడ్డి బాలోత్సవ కమిటీ అధ్యక్షులు బి.గోపాల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు శివ, బాబు, దేవిక, పద్మావతిలు తదితర అధ్యాపక బృందం అభినందించారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**సిద్దవటం - సూర్యవాస్తవం:** మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలో వెలసిన శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో శనివారం అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి గణపతిపూజ, లక్ష అర్చన, పంచామృతాభిషేకం వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గురుస్వామి శ్రీరామదాసు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు గ్రామోత్సవం సందర్భంగా ఈ పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. రాత్రి అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవం నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు చలపతి, బీమిశెట్టి శివరామయ్య, జొన్నాదుల మురళి, అయ్యప్ప స్వాములు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ నగరేశ్వరస్వామి ఏకాదశ రుద్రాభిషేక మహోత్సవం

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** స్థానిక యర్రగుంట్ల రోడ్డులో వున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఉద్యావనం (అమ్మవారిశాలతోట) నందు ఈనెల 24వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు శ్రీ నగరేశ్వరస్వామి వారికి ప్రీతికరమైన మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము కార్యక్రమము జరుగుతుందని ఆర్యవైశ్య సభ అధ్యక్ష, కార్యదర్శులు బుశెట్టి రామ్మోహన్ రావు, మురికి నాగేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. అమ్మవారికి అష్టోతర శతనామార్చన 102 మంది ఆర్యవైశ్య సుహాసినులచే జరుపబడునని తెలిపారు. కావున భక్తులందరు విచ్చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి మరియు శ్రీ నగరేశ్వరస్వామి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

## ఆదివారం పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడ్యాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం అధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. షిర్డి సాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్, అమర రాజ గ్రూప్, ఏ ఐ యల్ డిక్సన్, నవభారత ఫెర్టిలేజర్స్, యంగ్ ఇండియా వంటి ప్రముఖ 5 కంపెనీలలో ఉద్యోగాల కొరకు స్థానిక కొర్రపాడు రోడ్డు లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు నవంబర్ 18 వ తేదీన ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయని వివరించారు. ప్రొద్దుటూరు, వైఎస్ఆర్ కడప జిల్లా మరియు ఇతర జిల్లాల నందు పనిచేయుటకు 10, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, బీటెక్ (మెకానికల్, ఈఈఈ) చదివి 18 నుండి 30 సంవత్సరములు వయస్సు కలిగిన యువతి, యువకులు అర్హులని తెలిపారు. వేతనము నెలకు రూ.10,000 నుండి 20,000 వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు మరిన్ని వివరాలకు మరియు రిజిస్ట్రేషన్ కొరకు నైపుణ్యం. ఏపి.జిఓవి.ఇన్/ యూజర్ రిజిస్ట్రేషన్, లేదా 8886297300 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## 20 రోజుల సెలవు జీవోను అమలు చేయాలి

- ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్



**అనంతపురం - సూర్య వాస్తవం:** అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్త్రీల ఆరోగ్య అవసరాలను గుర్తించి సంవత్సరానికి 15 రోజుల నుంచి 20 రోజుల వరకు సెలవులను పెంచుతూ ఇచ్చిన జీవోని అమలు చేయాలని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు అడిషనల్ కమిషనర్ కు ఎంహెచ్ఓ కు జీవో కాపీని సమర్పించి వెంటనే అమలు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ విషయానికి అధికారులు స్పందిస్తూ వెంటనే అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ జీవో కరెక్ట్ జీవో అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమిచ్చిన జీవో అని జీవో సైట్ లో ఉందని అధికారులు గుర్తించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం అజయ్ బాబు ఉపాధ్యక్షులు కేఆర్ సురేష్ బాబు ట్రెజరర్, ఎం ఓబులేసు వెంకటనరసయ్య పాల్గొన్నారు.

## అహుడ చైర్మన్ వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వర్‌ని కలిసిన జనసేన నాయకులు

**పామిడి - సూర్య వాస్తవం:** పామిడి పట్టణం నుండి జనసేన పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు,అహూడ చైర్మన్ నియమితులైన టీసీ వరుణ్ ని కలిసి శాలువా బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అలాగే పామిడి పట్టణన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగినది అలాగే బోయ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన అంకె ఈశ్వరయ్యని శాలువా బొకేతో మర్యాదపూర్వకంగా కలిసి బీసీ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలుపరిచే విధంగా జనసేన పార్టీ ముందుంటుందని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు వడ్డే రాము, కోట్టాల సూర్యనారాయణ, నక్కల రామాంజనేయులు, వీర ప్రతాప్, నవీన్, నాగరాజ్ సురేష్, రవితేజ, రమేష్, సందీప్ కుమార్, నరేష్, పాల్గొన్నారు.

## పంట నష్ట రైతులను ఆదుకుంటాం

- ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**నార్పల - సూర్య వాస్తవం:** శింగనమల నియోజక వర్గంలో ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. శనివారం నియోజక వర్గంలోని ఆరు మండలాల తహశీల్దార్లు, వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సమీక్ష చేశారు. పలు గ్రామాల్లో రైతులు పండిస్తున్న పంట చేతికొచ్చే సమయంలో అకాలవర్షం వచ్చి పంట నష్టం జరిగి. ధాన్యం తడిసిపోయినదన్నారు. అలాగే పంట పైరు నీటిలో మునిగి పోయినాయన్నారు. వర్షాలకు పంట నష్టం జరిగిన ప్రతి రైతు పేరు నమోదు చేసి, జరిగిన పంట నష్టం అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపవలసినదిగా అధికారులను ఆదేశించారు. పంట నష్టం జరిగినా రైతులను అన్ని విధాలా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు.

## సచివాలయాల ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి

- ఇల్లు లేని నిరుపేదలను కలుసుకొని ప్రచారం నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం:** ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని కోరుతూ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18 న సచివాలయాల ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ నాయకులు పట్టణంలోని బండిగేరి, రాజీవ్ నగర్, యశోద డ్విల్లింగ్ కాలనీల లో ఇల్లు లేని నిరుపేదలను కలుసుకొని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నాయకులు అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీల లో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు నాగరాజు, ఉరుకుందు, రంగస్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**పత్తికొండ - సూర్య వాస్తవం:** పత్తికొండ లోనీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం నాడు అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి గణపతిపూజ, లక్ష అర్చన, పంచామృతాభిషేకం వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దాత లాయర్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఈ పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

# హెచ్‌ఆర్సీ, లోకాయుక్తలను అమరావతికి తరలించడాన్ని ఆపండి



**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం:** రాష్ట్ర మానవ హక్కుల కమిషన్(హెచ్ ఆర్ సి) మరియు లోకాయుక్త లను అమరావతికి తరలించే విషయాన్ని మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ అనంతపురం ఇంచార్జ్ దాదా గాంధీ డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఏ దేశమైనా ఏ రాష్ట్రమైనా అభివృద్ధి,అధికార వికేంద్రీకరణల ద్వారానే ప్రాంతాల మధ్య అసమానతలు తొలగిపోతాయని, శ్రీ బాగ్ ఒప్పందం, శ్రీకృష్ణ, శివరామకృష్ణన్, బోత్సన్ కమిటీ నివేదికలు ఇదివరకే చెప్పి ఉన్నాయి. రాష్ట్రం చీలిపోయిన తర్వాత ఏపీలో వెనుకబడిన ప్రాంతాల పరిస్థితి ముఖ్యంగా అత్యంత వెనుకబడిన రాయలసీమ పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు అయింది. నవ్యాంధ్రప్రదేశ్ కు మొదటగా అధికారంలోకి వచ్చిన టిడిపి, అమరావతి అభివృద్దే యావత్తు రాష్ట్ర అభివృద్ధిగా ముందుకు పోయింది. తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధి కాదు కదా అమరావతి కూడా ఎక్కడికి వేసిన గొంగడి అక్కడే నిలిచిపోయింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలనే నినాదాన్ని ఎత్తుకొని నిజాయితీగా ప్రయత్నం చేసింది. కానీ తగినంత సమయం, కావాల్సినంత డబ్బు, కోర్టులలో వ్యాజ్యాలు వల్ల పూర్తిగా కార్యరూపం దాల్చలేదు. వికేంద్రీకరణలో భాగంగా వైసిపి ప్రభుత్వం రాయలసీమలోని కర్నూలులో హైకోర్టును, న్యాయ అకాడమీ, లోకాయుక్త, హెచ్‌ఆర్సీలను ఏర్పాటు చేయాలని చిత్తశుద్ధితో ప్రయత్నం చేసింది, అందులో లోకాయుక్త, హెచ్‌ఆర్సీలను ఏర్పాటు చేసింది. మిగిలిన హైకోర్టు, న్యాయ అకాడమీ ల ఏర్పాటు కోసం కావాల్సిన స్థల సేకరణ కూడా పూర్తి చేసింది, అంతలోనే కొంతమంది కోర్టులలో వ్యాజ్యం వేసి అడ్డుకున్న కారణంగా హైకోర్టు, లా అకాడమీ ఏర్పాటు కార్యరూపం దాల్చలేదు. నేడు తిరిగి అధికారం చేపట్టిన టిడిపి కూటమి ప్రభుత్వం వెనుకటిలాగే అమరావతి అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి అనే నినాదంలోభాగంగాఉన్నఫలంగా రాయలసీమ నుండి హెచ్‌ఆర్సీ,లోకాయుక్తలను అమరావతికి తరలించే దుర్మార్గానికి పూనుకున్నారు. ఈ చర్యను రాయలసీమ వాసులు జీర్ణించుకోలేరు.అంతేకాకుండా రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులపై దిబ్బ వేశారు, కనీసం హంద్రీ-నీవా, గాలేరు నగరి ప్రాజెక్టులను, అనంతపురం జిల్లా లాంటి ఎడారి జిల్లాలకు ప్రాణ ప్రదమైన హెచ్.ఎల్.సి ఆధునీకరణ పనులు, కడప స్టీల్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి కారణంగా ప్రాంతాల మధ్య అసమానతలు పెరిగిపోతున్నాయి. అందుకే రాయలసీమ ప్రాంత ప్రజలు ప్రత్యేక రాయలసీమ నినాదాన్ని ఎత్తుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం హెచ్‌ఆర్సీ,లోకాయుక్తలను రాయలసీమ హక్కుగా భావించి, అమరావతికి తరలించడాన్ని వెంటనే ఆపాలి, చంద్రబాబు శ్రీశైలంలో చెప్పిన విధంగా రాయలసీమను రతనాల సీమ వైపు తీసుకుపోయి, రాష్ట్రం మరోసారి చీలిక వైపు వెళ్లకుండా చూడాలి, ఈ ప్రాంత ప్రజల ఆవేదన, అసహనాన్ని గమనించాలి, లేకుంటే మరొక్కసారి రాయలసీమ ఉద్యమం ఉవ్వెత్తున లేస్తుంది,అందులో దగా కోరు ప్రభుత్వాలు దగ్ధమైపోతాయన్నారు

## బహిరంగ ప్రదేశంలో చెత్త వేస్తే చర్యలు



**తాడిపత్రి - సూర్య వాస్తవం:** తాడిపత్రిలో బహిరంగ ప్రదేశంలో చెత్త వేస్తే కుళాయి, విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తామని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు..తాడిపత్రిలో బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దని ఎన్నిసార్లు చెప్పినా ప్రజలలో మార్పు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన జేసీ.. ఇకపై చెత్త వేస్తే తిరిగి వారి నివాసంలో వేస్తామని తనదైన శైలిలో వార్నింగ్ ఇచ్చారు.. తాడిపత్రి అభివృద్ధి కోసం నేను పాటుపడుతూ ఉంటే ప్రజలు సహకరించకపోతే ఎలా అని ప్రశ్నించారు. మీరు మారండిని, మారకపోతే నన్ను ఊరు విడిపించండని ప్రజలను కోరారు. మీ పిల్లలకు మంచి చదువులు చెప్పించడం కాదు, క్రమశిక్షణ నేర్పించండి ప్రజలకు సూచించారు. ప్రపంచంలోనే కుబేరులంతా పెద్దగా చదువు రానివారేనని ఆలోచనలు సక్రమంగా పనిచేస్తే ప్రయోజకులవుతారన్నారు. తాడిపత్రిలో నల్లబండల పరిశ్రమలు స్థాపించిన వారంతా చదువురాని వారేనని వారు మంచి స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు. ఆలయాలలో శివమాల అయ్యప్ప స్వామి మాల చేసిన వారు సేవ చేస్తే బాగుంటుందని హితవు పలికారు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి.కాగా, తాడిపత్రి అభివృద్ధి కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవని గతంలోనే స్పష్టం చేశారు జేసీ ప్రభాకర్ రెడ్డి.. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నాం.. ప్రజలు తమ బంధువులు.. స్నేహితులు సహకరించాలని చేతులు జోడించి విన్నవించారు. ఇక, తాడిపత్రి చుట్టుపక్కల ఉన్న బైపాస్ రోడ్లలో చెత్తవేస్తే కేసులు నమోదు చేస్తామంటూ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు జేసీ ప్రభాకర్ రెడ్డి. నందలపాడు, సజ్జలదిన్నె పారిశ్రామిక వాడల్లో ఉన్న నల్ల బండలలో పాలిష్ వృథా రాళ్లు రోడ్ల పక్కన వేస్తే ట్రాక్టర్లు సీజ్ చేస్తామన్నారు. తాడిపత్రి అభివృద్ధి చెందిందంటే పరిశ్రమల వల్లే సాధ్యమైందన్నారు జేసీ పరిశ్రమలు స్థాపించిన యజమానులు అందరూ బాగా చదువుకున్న వారేనని.. పారిశ్రామిక వాడల్లోని పరిశ్రమలు వేస్ట్ రాళ్లు రోడ్డు పక్కన వేస్తే పరిశ్రమలకు కరెంటు బంద్ చేయిస్తామని స్పష్టం గతంలోనే జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేసిన విషయం విదితమే.

## రోడ్డు భద్రత నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించండి



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** రోడ్డు భద్రతా నియమాలు ప్రతీ ఒక్కరూ పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలు నిలువరించడం అందరి బాధ్యతగా గుర్తించి పోలీసులతో సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలు- అనర్థాలపై ప్రజల్లో అవగాహన తీసుకురావడంతో పాటు రోడ్డు భద్రతా నిబంధనలు పాటింపుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పోలీసులకు సూచించారు. జిల్లాలో తరుచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను విశ్లేషిస్తే అధిక శాతం నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు వెల్లడవుతోందన్నారు. మైనర్లు డ్రైవ్ చేయడం... హెల్మెట్, సీటు బెల్టు ధరించకుండా వాహనాలు నడపడం... త్రిబుల్ రైడింగ్ , మద్యం సేవించి డ్రైవ్ చేయటం... అధిక లోడ్ తో వెళ్తుండటం, అతి వేగంగా డ్రైవ్ చేయడం, తదితర కారణాలుతో పాటు చిన్న చిన్న నిర్లక్ష్యాలు వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఫలితంగా అర్ధాంతర మరణాలు సంభవించి కుటుంబ సభ్యులను అనాథలుగా మిగుల్చుతున్నా రన్నారు. అందుకే రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. గడచిన 24 గంటలలో హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 513 కేసులు నమోదు చేశారు. రూ. 1,10,835/- లు ఫైన్స్ వేశారు.బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 50 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 10 కేసులు నమోదు చేశారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, అర్ధరాత్రి వేళల్లో అనుమానా స్పదంగా సంచరిస్తున్న అపరిచితులు 108 మందిని తనిఖీలు చేసి ఆరుగురిని పోలీసు స్టేషన్లకు తరలించారు. రాత్రి వేళ ఏటిఎం కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 154 ఏటిఎం సెంటర్లను తనిఖీ చేశారు.

## సన్మార్గంలో నడిచే యువతకు పోలీసు సహకారం



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** మెరుగైన సమాజం కోసం పోలీసు, ప్రజల మధ్య సత్సంబంధాలు కల్గిఉండటం చాలా అవసరమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. కడ్లే గౌరమ్మ జాతర పురస్కరించుకుని విడపనకల్లు మండలం పాల్తూరులో శనివారం నాడు పోలీసు- మైత్రి సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ కబడ్డీ పోటీలు జరిగాయి. ఉరవకొండ, రాయదుర్గం నియోజకవర్గాల పరిధిలో 20 కబడ్డీ జట్లు తలపడుతున్న ఈ పోటీలను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆ తర్వాత గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారుల్లో ఉత్తేజం నింపేందుకు జిల్లా ఎస్పీ కబడ్డీ ఆడారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. మెరుగైన సమాజం కోసం యువత మేల్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ అభివృద్ధి మరియు తల్లిదండ్రుల ఆశయాలను రెండు కళ్లుగా చేసుకుని ముందుకెళ్లాలన్నారు. ముఖ్యంగా గంజాయి, తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని... ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. చెడుకు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడిచే యువతకు పోలీసు ఎల్లవేళలా సహకారం ఉంటుందన్నారు. ఈ పోటీలలో గెలిచి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్లకు ప్రోత్సాహక నగదు బహుమతులను పాల్తూరు పోలీసు మైత్రీ సంఘం అందజేయనుంది. ఈకార్యక్రమంలో గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, ఉరవకొండ రూరల్ సి.ఐ చిన్న గౌస్, సర్కిల్ ఎస్సైలు మురారి, ఖాజా హుస్సేన్, నాగస్వామి, శివ, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాలకు తాగునీరు అందించాలి

## - ఎమ్మెల్యే సునీత



రాప్తాడు - సూర్య వాస్తవం: మార్చిలోగా రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు త్రాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శనివారం అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆర్.డబ్ల్యూ.ఎస్, పర్యాటక శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో తాగునీరు, పర్యాటకంగా చేపట్టాల్సిన అంశాల గురించి చర్చించారు. తాగునీటి అవసరాలకు పీఏబీఆర్ నుండి అనంతపురం వరకు వేస్తున్న పైప్ లైన్ పనులు మధ్యలోనే ఆగిపోవడంపై ఆరా తీశారు. ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొస్తామన్నారు. దీంతో పాటు పైప్ లైన్లు దెబ్బతిన్నవి,అలాగే ఎక్కడైనా కొత్త లైన్లు వేయాల్సిన వాటిని గుర్తించి పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో అన్ని చోట్ల కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని, ఓవర్ హెడ్ ట్యాంక్స్ లో నీరు ఉండాలన్నారు. వీటితో పాటు కొత్తగా చేపట్టబోయే కొన్ని కార్యక్రమాల గురించి వివరించారు.ఇప్పటికే వీటికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. బుక్కరాయసముద్రం సీపీడబ్ల్యూఎస్ పథకం పునరుద్ధరణ పనుల గురించి ప్రధానంగా చర్చించారు.సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కట్ట మరమ్మతులు అలాగే కెనాల్ నుండి ట్యాంక్ వరకు ఉన్న 2 పైప్ లైన్లు వంటి పనులపై ఆరా తీశారు.రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలోని అన్ని గ్రామాలకు తాగునీటి అవసలరాలకు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి సీపీడబ్ల్యూఎస్ పథకం నిర్మాణానికి రూ.180 కోట్లు అవసరం ఉంటుందని అంచనా వేశామని వివరించారు.జాతీయ రహదారి పక్కన పైప్ లైన్ నిర్మాణాలకు, అలాగే పంపనూరు అటవీ ప్రాంతంలో పైప్ లైన్ నిర్మాణాలకు కావాల్సిన అనుమతుల అంశాల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అనుమతులు తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన పనులను మళ్లీ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే వేసవికి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# రాయలసీమ హక్కులను కాపాడాలి




హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం: వైయస్ జగన్మోహన్ రెడ్డి కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేసిన విధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టును ఏర్పాటు చేయాలని, ప్రస్తుతము కర్నూల్లో ఉన్న మానహ హక్కుల కమిషన్ లోకాయుక్త లను కర్నూల్లోనే ఉంచాలని జలసాధన సమితి డిమాండ్ శ్రీ బాగ్ ఒప్పందం రోజు ఈరోజు హిందూపురంలో ఇందిరా పార్క్ కల్లూరు సుబ్బారావు విగ్రహం వద్ద శ్రీ బాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాయలసీమ హక్కుల కోసం ఆనాడు జరిగిన శ్రీబాగ్ వడంబడికలో హిందూపురం వాసి కల్లూరు సుబ్బారావు గారు సంతకం చేసిన వారిలో ఒకరు. ఆనాడు జరిగిన శ్రీబాగ్ వడంబడికలో కోస్తా తో సమానంగా తుంగభద్ర కృష్ణా జలాలను, రాయలసీమకు అందిస్తామని, హైకోర్టు రాజధాని ఏది కావాలంటే అది రాయలసీమలో నెల కోల్పాలని, కోస్తా తో సమానంగా శాసన సభ్యులను రాయలసీమలో నియమించాలని ఒప్పందం జరిగింది. ఈ మూడు ఒప్పందాలలో ఏ ఒప్పందం కూడా ఇంతవరకు అమలు జరగలేదు . జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాములో కర్నూలుని న్యాయ రాజధానిగా, ఏర్పాటు చేసి కర్నూలులో మానహక్కుల కమిషన్, లోకాయుక్త ఏర్పాటు చేయడం జరిగిందని నేడు అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ చంద్రబాబు ప్రభుత్వం మరలా లోకాయుక్తను మానహ హక్కుల కమిషన్ను, రాజధాని అమరావతి మార్పునకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, హైకోర్టును, మానవ హక్కుల కమిషన్, లోకాయుక్త లను కర్నూల్లోని ఏర్పాటు చేయాలని జలసాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హంద్రీనీవా మెయిన్ కాలువను 6300 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచుతూ అందుకు 6,182 కోట్ల రూపాయలు బడ్జెట్కు పరిపాలన ఆమోదం తెలిపారని కానీ నేడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 3850 క్యూసెక్కులకు మాత్రమే కాలువ వెడల్పుకు చేయటానికి ప్రయత్నాలు చేస్తున్నారని, హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని 10,000 క్యూ లకు పెంచాలని, అలాగే మడకశిర బ్రాంచ్ కెనాల్ సామర్థ్యాన్ని పెంచాలని, దీనిద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలో హంద్రీనీవా మెయిన్ కాలువ నుండి పిల్ల కాలువల ద్వారా మూడు లక్షల 45 వేల ఎకరాలకొత్త ఆయకట్టుకు నీరు ఇవ్వాలని జల సమితి డిమాండ్ చేసింది ఎందుకు సంబంధించి, ఇందుకు సంబంధించి హంద్రీనీవా కాలువకు ప్రత్యేక బడ్జెట్లు విడుదల చేయాలని జలసాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. సాగునీటి బడ్జెట్లో రాయలసీమ ప్రాంతానికి కేవలం 15 -20% మాత్రమే కేటాయిస్తున్నారని, రాయలసీమలోని 46% భూభాగం ఉన్నదని కావున సాగునీటి బడ్జెట్లో 46% రాయలసీమ ప్రాంతానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత రెండు నెలలుగా హంద్రీనీవా కాలువ పాడుతున్నప్పటికీ మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా హిందూపురం ప్రాంతానికి చెరువులకు నీరు అందించలేదని, కావున కాలువ మరమ్మత్తులను వెంటనే రిపేరు చేసి హిందూపురం , మడకశిర పెనుగొండ ప్రాంతాల చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి అధ్యక్షులు, వెంకటరామిరెడ్డి, ఓపిడిఆర్ శ్రీనివాసులు, రచయిత సడ్లపల్లి చిదంబరెడ్డి, జలసాధన సమితి నాయకులు అమ్మానుల్లా, జమీల్ చైతన్య తిప్పేస్వామి కార్మిక నాయకుడు రవి, దాసరి హరి ,పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి, పెన్షనర్ అసోసియేషన్ సెక్రటరీ లోకేష్, రిటైర్డ్ ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి గంగిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు ఓబులేష్ , చైతన్య సంస్థ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ వృద్ధాశ్రమంలో అన్న వితరణ



గుమ్మగట్ట - సూర్య వాస్తవం: కార్తీకమాసం సందర్భంగా గుమ్మగట్ట గ్రామం మాజీ డీలర్ చెన్నమల్లప్ప సహకారంతో శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణ శివరుప్రాంతం శ్రీరామకృష్ణ వృద్ధాశ్రమంలో అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు రాయదుర్గం అనూష మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భాన్ని ఆకలి తీర్చే ఓ పుణ్యకార్యక్రమం అవ్వాలని వారు మమ్మల్ని సంప్రదించి ఈ గొప్ప కార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. అలాగే మీరు కూడా ఇలాంటి బహుగొప్ప కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట మాజీ డీలర్ చిన్న మల్లప్ప కుటుంబ సభ్యులు రామకృష్ణ , శ్రీరామ్ ఫౌండేషన్ టీం సభ్యులు పాల్గొన్నారని తెలియజేస్తూ. సదా సమాజ సేవలో శ్రీరామ్ ఫౌండేషన్.

## ఆసుపత్రి తనిఖీ



పామిడి - సూర్య వాస్తవం: పామిడి మండలం కేంద్రంలోని ఆరోగ్య ప్రైవేటు హాస్పిటల్ డీఎంహెచ్ ఓ డాక్టర్ ఈబీ దేవి శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీలు చేసిన సమయాల్లో మండల వ్యాప్తంగా ఉన్న 38 ఆర్.ఎం.పి ప్రథమ చికిత్స కేంద్రాలు ప్రభుత్వ అధికారుల సమాచారంతో ఆర్ ఎం పి ప్రమాద చికిత్స కేంద్రాలు తాళాలు వేశారు.ఇటీవల ప్రజల పరిష్కార వేదిక నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు ఆరోగ్య హాస్పిటల్ లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆరోగ్య హాస్పిటల్ నందు వైద్యం నిర్వహించారా లేదా అనే దానిపై ఆరా తీశారు. బాధితులతో సంప్రదించి కేసు పూర్వాపరాలు తెలుసుకున్నారు. పూర్తి విచారణ జరిగిన తర్వాత తగు చర్యలు తీసుకుంటామని, అలాగే అనుమతి లేకుండా ప్రైవేట్ హాస్పిటల్స్, ఆర్.ఎం.పి ప్రథమ చికిత్స కేంద్రాలు నడిపినా, నిర్వహించిన చట్టరీత్యా నేరమని చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పరీక్షలు నిర్వహించినా, అధిక ఫీజులు వసూలు చేసినా, అర్హతలు లేని వారు పరీక్షలు చేసినా చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ తనిఖీలో మండల ప్రభుత్వ వైద్య అధికారి సుధాకర్, పాల్గొన్నారు.

## సాంస్కృతి ఇంజినీరింగ్ కళాశాల సీజ్ చేయాలి



హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం: విద్యార్థికి చావుకు కారణమైన సాంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల పుట్టపర్తి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ సాంస్కృతి ఇంజనీరింగ్ కాలేజీలో సిఎస్సి సెకండియర్ చదువుతున్న విద్యార్థి 13వ తేదీన అదే క్లాసు కు చదువుతున్న విద్యార్థులు రక్తం వచ్చేలా కొట్టినారు ఈ సమాచారాన్ని కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్ల వారు స్పందించక పోవడం కనీసం తల్లితండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హాస్టల్లో ఉన్న విద్యార్థికి ఇంటికి పంపించడం జరిగింది కనీసం దెబ్బతిన్న విద్యార్థికి హాస్పిటల్ కూడా పంపించకుండా ఎవరికి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ విద్యార్థి చనిపోవడానికి ప్రధానమైన కారణంగా ఉందన్నారు కనుక అధికారులు స్పందించి కళాశాల యాజమాన్యం పైన కేసు నమోదు చేయాలని అదేవిధంగా విద్యార్థి చావుకు కారణమైన కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్ హుస్సేన్ నందీష్ శశి సాయిబాబా తరుణ్ అరవింద్ విగ్నేష్ ఎంఎస్ఎఫ్ నాయకులు ఆదర్శ్ సునీల్ మూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం

### - జర్నలిస్టులకు “ప్రత్యేక చట్టం” తీసుకురావాలి



పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చి రక్షణ కల్పించాలని ఏపీయూడబ్ల్యూజే పత్తికొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎం.సాల్ రంగడు తెలిపారు.శనివారం పత్తికొండ పట్టణంలోని రీడింగ్ రూమ్ ఆవరణలో జాతీయ పత్రిక దినోత్సవం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా కేక్ ను జర్నలిస్టులు కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిజాలను నిర్భయంగా రాసే జర్నలిస్టులపై రోజు రోజుకు దాడులు జరుగుతున్నాయని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చి రక్షణ కల్పించాలని కోరారు.జర్నలిస్టులు ఐక్యతతో తమ సమస్యల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే గౌరవ అధ్యక్షుడు ఎం.రంగన్న, గౌరవ సలహాదారులు ఎం.నాగరాజు, సహాయ కార్యదర్శి వి.హనుమంతు, సీనియర్ జర్నలిస్టులు రాజనారాయణ గుప్తా, ఎం మధుబాబు. వెంకటేశ్వర్లు, మండల గౌరవ అధ్యక్షులు రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి ఓబులేసు, జర్నలిస్టులు ఎం.రవికుమార్, షేక్షావల్లి, కొండయ్య, రాజు, నాగరాజు, నందా, భద్రి, రాము. తదితరులు పాల్గొన్నారు.

# అపార్ జనరేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం: అపార్ జనరేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అపార్ జనరేషన్ ప్రక్రియపై డిఈఓ, డివిఈవో, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిరోజు 10 వేల నుంచి 15 వేల వరకు అపార్ జనరేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అపార్ జనరేషన్ లో అన్ని జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో వేగంగా ప్రక్రియ జరిగేందుకు ప్రిన్సిపాల్, హెడ్మాస్టర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. అపార్ జనరేషన్ లో లేట్ బర్త్ సర్టిఫికెట్ సమస్యకు సంబంధించి నెలకొన్న సందేహాలపై డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని డిఎల్డిఓలకు సూచించారు. వచ్చే మంగళవారం అనంతపురం డివిజన్ పరిధిలో, బుధవారం కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలో, గురువారం గుంతకల్లు డివిజన్ పరిధిలో డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. అపార్ జనరేషన్ లో స్పష్టత, ఖచ్చితత్వం ముఖ్యమైనదన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా ఆధార్ అప్లోడ్ చేసి అపార్ అప్డేట్ చేయాలని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఈఓ ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజునాయుడు, డివిఈఓ వెంకటరమణ నాయక్, ఆధార్ నోడల్ అధికారి నారపరెడ్డి, ఏపీఎం నాగరాజు పాల్గొన్నారు.

## రాప్తాడును పర్యాటకంగా అభివృద్ధి చేయాలి



రాప్తాడు - సూర్య వాస్తవం: రాప్తాడు నియోజకవర్గాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసి ప్రజలకు అందించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు.శనివారం అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వ అధికారులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశాల గురించి చర్చించారు.ఇప్పటికే రూ.2.50 కోట్లతో రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలోని తిరుమల దేవర స్వామి ఆలయంలో పర్యాటక సౌకర్యాల అభివృద్ధి, దుర్గాదేవి ఆలయానికి మెట్లు ఏర్పాటు, నసనకోట రూ.50 లక్షలతో శివాలయం ఆలయ అభివృద్ధి చేశాము అని తెలిపారు.ఆత్మకూరు జాతీయ రహదారి సమీపంలో టూరిజం వే సైడ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.నసనకోట ముత్యాలమ్మ గుడి దగ్గర పిల్లలు ఆడుకోవడానికి ప్లే ఏరియా, టూరిజం రెస్టారెంట్, మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలోని కోన శివాలయం వద్ద పిల్లలు ఆడుకోవడానికి ప్లే ఏరియా,టూరిజం రెస్టారెంట్,మరుగుదొడ్లు నిర్మాణం కూడా ఏర్పాటు చేయాలన్నారు.పేరూరు డ్యామ్ వద్ద బోటింగ్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

## ఎందరో మహనీయుల కృషితోనే గ్రంథాలయాలు

నార్పల - సూర్య వాస్తవం: నేడు ఉన్న గ్రంథాలయలకోసం ఎందరో మహనీయుల కృషివల్లనే రాష్ట్రవ్యాప్తంగా వెలసి విజ్ఞాన విషయాలను అందజేస్తున్నయని గ్రంథాల య అధికారిని కసనూరు జీవన తెలిపారు.శనివారం 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు లో భాగంగా నార్పల శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమ కారులు గాడిచర్ల హరి సర్వోత్తమ రావు, అయ్యంకి వెంకట రమణయ్య ,ఎస్ ఆర్ రంగనాథ్ వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాటి తరంతోపాటు నేటి తరంలో వావిలాల గోపాలకృష్ణయ్య గ్రంథాలయాలు కోసం కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని జీవన,గ్రంథాలయ పాఠకులు మజ్జిగ ఆదినారాయణ, ఎల్లుట్లా శ్రీరాములు, కె.ఎల్.ఎన్.ప్రసాద్, పాఠకులు, తదితరులు విద్యార్థులు, పాల్గొన్నారు.

## పిల్లలకు ఆరోగ్య పరీక్షలు



గుమ్మగట్ట - సూర్యవాస్తవం: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు, 16 నుండి అంగన్వాడి స్కూల్ పిల్లల నుండి 10 వ తరగతి పిల్లలకు పీహెసి వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో లో సిబ్బంది ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్పి మరియు ఆశా వర్కర్లు స్కూల్ పిల్లలకు ఆరోగ్య పరీక్షలు ప్రారంభించారు, డాక్టర్ మాట్లాడుతూ పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాదులు, పోషకాహర, అభివృద్ధి ఆలస్యం, తదితర 44 రకాల తీవ్ర స్థాయి లో వున్న వ్యాధులు గుర్తించి వారికి అవసరం అయిన చికిత్సలు ఉచితంగా అందించడము, అవసరం అయిన వారికి జిల్లా హాస్పిటల్ కు రెఫర్ చేయడం, పిల్లలకు స్క్రీనింగ్ ప్రతి గురువారం మరియు శనివారము చేయుదురు కావున పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి అని తెలియజేశారు. ఇందులో భాగంగా ఈ రోజు ఎర్రంపల్లి గ్రామము లో అంగన్వాడీ సెంటర్ లో డాక్టర్ బాలాజీ నాయక్ మరియు సి హెచ్ ఓ మురళీధర్ పాల్గొని పిల్లలకు స్క్రీనింగ్ ప్రారంభించారు.

## గుత్తి ‘సీఎస్ఐ చర్జి” వేడుకలలో జిల్లా అధ్యక్షులు



గుత్తి - సూర్య వాస్తవం: స్థానిక గుత్తి పట్టణంలో ఉన్నటువంటి సియస్ఐ చర్చి, 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమనికి గుత్తి పట్టణానికి చెందిన సియస్ఐ చర్చ్ సంఘం అధ్యక్షులు, ఆహ్వానం మేరుకు 100 సంవత్సరాల వేడుకకు ముఖ్య అతిథిగా అనంతపురము జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటశివుడు యాదవ్, మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరీ సోదరీమణు లకు శు భాకాంక్షలు తెలియజేశారు. గుత్తి పట్టణంలో సియస్ఐ. చర్చ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం. నాకు చాలా సంతోషదాయకమని అన్నారు.

## స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకై పార్లమెంట్లో గళం విప్పాలి



**కనేకల్ – సూర్య వాస్తవం:** శనివారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు "అంబికా లక్ష్మీనారాయణ " ను కలిసిన సాధన కమిటీ అధ్యక్షులు బి ఎం ( నాదల్ ) అనంతపురం జిల్లా లోని అత్యంత వెనుకబడిన కరువు ప్రాంతం రాయదుర్గం నియోజకవర్గమని. ఇక్కడ భారీ విద్యుత్ గాలి మరలు, భారీ పరిశ్రమలు స్థాపించడానికి, రిజర్వాయర్లు, గనులు అందుబాటులో ఉన్నవి కనుగా. ప్రస్తుతము స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ డి హీరహాల్ మండలంలోని స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకై ప్రయత్నిస్తున్నాము, జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మా వంతు అన్ని రకములుగా నాయకులను గెలిపించుటకు కృషి చేశామన్నారు. మన కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల వరద ఇస్తుంది అన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు కృషితో గ్రీన్ ఎనర్జీ, సోలార్, విండ్ పవర్, కార్ల తయారీ పరిశ్రమ, నీ పాన్ స్టీల్ వంటి పెట్టుబడులు తో రాష్ట్రం భారీ అభివృద్ధి జరుగుతోందని తమ రాయదుర్గం నియోజకవర్గం కు ఇటువంటి భారీ పారిశ్రమలు ఏర్పాటు చేసి వేలాది మందికి యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించాలని, నియోజకవర్గాన్ని మెకానిజం అభివృద్ధి చెందించాలని, రైల్వే, బెంగుళూరు జాతీయ రహదారి ఉన్నది, ఉంతకల్లు రిజర్వాయర్ ద్వారా, ఓబులాపురం గనులతో భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనకు పార్లమెంట్లో ప్రస్తావన చెయ్యాలని నాదల్ తెలపగా. పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్లో ప్రస్తావిస్తామని. కేంద్ర మంత్రులతో నారా లోకేష్తో చర్చిస్తానని ఎంపీకి హామీ ఇచ్చినారు.

## పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి గీటు రాయి

**- ఏపీడబ్ల్యూజేఎఫ్ చిత్తూరులో సేవా కార్యక్రమాలు**



**చిత్తూరు – సూర్య వాస్తవం:** ప్రజాస్వామ్య పరిరక్షణలో నాలుగవ మూల స్తంభం పత్రికలేనని ఏపీడబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కన్వీనర్ వరదరాజులు అన్నారు. శనివారం మధ్యాహ్నం చిత్తూరు నగరంలోని గంగనపల్లి లో ఉన్న మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహంలో జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు జయరాజ్, కేశవులు, జయచంద్ర, ప్రకాష్, దినేష్, రెడ్డి, బాలు, కుబేర, నాగరాజు, మురళి, తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య రాజ్యంలో అన్యాయాలు అక్రమాలను ప్రశ్నించాలన్నా , ప్రజల పక్షాన నిలబడే ఏకైక వజ్రాయుధం పత్రికలే అన్నారు. నవ సమాజ నిర్మాణానికి నాలుగవ మూల స్తంభం పత్రికలని, ప్రభుత్వం పత్రికా విలేకరులకు సముచిత స్థానం గౌరవం కల్పించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నిరాశ్రయుల వసతి గృహంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## గ్రంథాలయ పాఠకుల దినోత్సవం



**చిత్తూరు – సూర్య వాస్తవం:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని ప్రముఖ రచయిత్రి, కుప్పం రెడ్డమ్మ సాహితీ సంస్థ వ్యవస్థాపకురాలు రామలక్ష్మి అన్నారు. శనివారం జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ పాటకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ జంతువులకు మనుషులకు ఉన్న తేడా ఏంటంటే జంతువుల కన్నా మనిషి మాట్లాడడం తెలివిగా ప్రవర్తించడం విద్యా వంతుడుగా ఉండడం అన్నారు. మనిషి మేధావిగా మారడానికి పుస్తక పఠనమే ముఖ్య కారణమన్నారు. అలాంటి గ్రంథాలయాలను ప్రతి ఒక పాటకుడు సద్వినియోగం చేసుకొని మేధా సంపత్తిని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం పలువురు ప్రముఖులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మి.. కార్యదర్శి శర్మ, డిప్యూటీ లైబ్రేరియన్ ఇంచార్జ్ లలిత, లైబ్రేరియన్ లావణ్య, ద్రాక్షాయని, సిబ్బంది లవకుమార్, పూర్ణిమ, దేవి బాల, గజేంద్ర బాబు, రాజ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠం భూములపై అవగాహన



**తవణంపల్లి – సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం గ్రామ కంఠం రిజిస్ట్రేషన్ పై న రెవిన్యూ శాఖ నుంచి పూర్తి సమాచారం ఉందని తాసిల్దార్ సుధాకర్ తెలిపారు. రెవిన్యూ శాఖ నుంచి సబ్ రిజిస్టార్ ధ్రువపత్రాన్ని అడుగుతున్నారని రిజిస్టార్ కి ఎలాంటి ధ్రువపత్రం ఇవ్వవలసిన అవసరంలేదని వీఆర్వోలు ధ్రువీకరించవలసిన అవసరం లేదని గ్రామ కంఠమును గురించి పూర్తి అధికారం అంతా పంచాయతీ సెక్రటరీలకు బదలాయిస్తూ ఇదివరకే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పంచాయతీ సెక్రటరీలే ధ్రువపత్రాన్ని జారీ చేయడానికి అర్హత కలిగిన వారు. వీఆర్వోలకి ఎలాంటి అధికారం లేదు. ఎలాంటి ధ్రువపత్రాలు జారీ చేయవలసిన అవసరం లేదు. అలాగే గ్రామ సర్వేయర్ల దగ్గర నుంచి ఎలాంటి ధ్రువపత్రం తీసుకోవలసిన అవసరం లేదని తహసిల్దార్ సుధాకర్ తెలిపారు.

## వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై వినతి



**తవణంపల్లి – సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం లో జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా మండలంలోని జర్నలిస్టుల సమస్యలపై ఎంపీడీవో రెడ్డి బాబు, తహసిల్దార్ సుధాకర్ కి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ఆఫ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీ యూ డబ్ల్యూ జే ) పిలుపుమేరకు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టులందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేసి స్థలము కేటాయించి పక్కా గృహాలు మంజూరు చేయాలని, తవణంపల్లి నందు జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించుటకు స్థలం కేటాయించాలని, జర్నలిస్టుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ఆఫ్ జర్నలిస్ట్ యూనియన్ కమిటీ సభ్యులు జగన్నాథం, జీవన్, తవణంపల్లి మండల జర్నలిస్టులు చిన్నయ్య, రాజశేఖర్, అనంత కుమార్, నాగరాజు, షణ్ముగం, హరి, పాల్గొన్నారు.

# రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమాన్ని నిర్వహించండి

**- జిల్లా కలెక్టర్**



**చిత్తూరు – సూర్య వాస్తవం:** రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డి ఎం అండ్ హెచ్ ఓ, డి ఈ ఓ మరియు ఐ సి డి ఎస్ పి డి ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం అమలు పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ లో భాగంగా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమాన్ని డిఈఓ, ఐసిడిఎస్ పిడి ల సమన్వయంతో డిఎం అండ్ హెచ్ ఓ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎంఈఓ లు, సిడిపిఓ లు, మెడికల్ అధికారుల ద్వారా 0-6 మరియు 7-18 సం. ల మధ్య పిల్లలకు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా వైద్యపరీక్షలునిర్వహించాలన్నారు. కార్యక్రమ నిర్వహణ లో 0-6 సం.ల మధ్య పిల్లలకు సంబంధించి ఐ సి డి ఎస్ పి డి, 07-18 సం. ల మధ్య పిల్లలకు సంబంధించి డిఈఓ బాధ్యత తీసుకోవాలన్నారు. చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ లో భాగంగా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న పిల్లలకు వైద్య సేవల కోసం డి ఎం అండ్ హెచ్ ఓ కు సిఫారసు చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 2,420 అంగన్వాడీ సెంటర్ లలో 54,293 పిల్లలకు మరియు 2,470 స్కూల్స్ నందు 1,48,483 విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా మరియు అంగన్వాడి కేంద్రం నందు ఈ నెల 16 నుండి 5 నెలల నుంచి 5 సంవత్సరాల పిల్లలకు నాలుగు రకాల లోపాల పై ప్రతి శనివారం ఉదయం 9-00 గంటల నుండి 12-00 గంటల వరకు స్క్రీనింగ్ చేస్తారన్నారు. నాలుగు రకాల లోపాల లో మొదటిది పుట్టుక తో లోపం, (న్యూరల్ లోపం, డౌన్ సిండ్రోమ్, గ్రహణ మొర్రి, నడుము భాగం అభివృద్ధి లోపం, సంక్రమణ కంటిపోర, పుట్టుకతో వచ్చే చెవుడు, సంక్రమణ గుండె జబ్బులు), రెండవది డెఫిషియన్సీ లోపాలు (రక్తహీనత, విటమిన్ ఏ లోపం, విటమిన్ డి లోపం, తీవ్ర పోషకాహార లోపం, అయోడిన్ లోపం గాయిటర్), మూడవది పిల్లల్లో వచ్చే వ్యాధులు (చర్మ వ్యాధులు గజ్జి తామర, చెవి వ్యాధులు, రుమాటిక్ గుండె వ్యాధి, రియాక్టివ్ ఎయిర్ వే వ్యాధి, పిప్పి పళ్ళు, మూర్ఛ వ్యాధి) మరియు నాలుగవది పెరుగుటలో లోపాలు మరియు డిజేబులిటీ వ్యాధులు (దృష్టి సమస్యలు, వినికిడి సమస్యలు, నాడీ సంబంధమైన చలన సమస్యలు, చలన సామర్థ్యంగా ఆలస్యం, మేధోపరమైన అసమానత, మాటలు నేర్చు కోలేక పోవడం, ఆటిజం, అభ్యసన సమస్యలు, సావధాన లోపం, అతి చురుకు తనం వలన కలిగే సమస్యలు, తలసీమియా) వంటి వాటి పై స్క్రీనింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. స్క్రీనింగ్ నందు లోపాలు ఉన్న పిల్లలను వైద్యాధికారికీ సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. సదరు డాక్టర్లు, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంకు వచ్చినప్పుడు ఆ పిల్లలను పరీక్షించి చికిత్స చేస్తారని, చికిత్సకు వీలు కాని పిల్లలను ప్రతి మండలంలో ఉన్న భవిత స్కూలుకు రెఫర్ చేస్తారన్నారు. అక్కడ వీలుకాని పిల్లలకు జిల్లా ఆసుపత్రి నందు డిఈఐసి సెంటర్ నందు వివిధ విభాగాల స్పెషలైజేషన్ డాక్టర్స్ వద్దకు పంపి చికిత్స చేస్తారన్నారు.అలాగే ఎముకలకు సంబంధించి, గ్రహణ మొర్రిలకు బర్డ్ హాస్పిటల్ తిరుపతి నందు ఉచితంగా సర్జరీ చేస్తారని, కంజునెంటల్ హార్ట్ పిల్లలకు పద్మావతి ఆసుపత్రి తిరుపతి నుండి ఉచితంగా సర్జరీ చేస్తారన్నారు. అరవింద్ ఐ హాస్పిటల్ తిరుపతి నందు కంటికి సంబంధించిన వాటికి ఉచిత చికిత్స చేస్తారన్నారు. అలాగే 6 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల వరకు ఉన్న వారికి ఈ బృందం వారు స్కూలు నందు గురు, శనివారాలలో మధ్యాహ్నం 2-00 గంటల నుంచి సాయంత్రం 5-00 వరకు స్క్రీనింగ్ చేసి అక్కడే చికిత్స అయ్యే వారికి చికిత్స చేసి రెఫర్ కాబడిన వారికి వారి ఆరోగ్య రికార్డులో నమోదు చేసి పెద్ద హాస్పిటల్స్ కి రిఫర్ చేస్తారన్నారు. లైన్ డిపార్ట్మెంట్స్ అయిన ఎడ్యుకేషన్, మున్సిపల్ కమిషనర్లు, ఐసిడిఎస్ మొదలగు వారి సహకారంతో చిన్నప్పుడే పిల్లలకు ఉన్న ఆరోగ్య సమస్యలు కనుగొని చికిత్స చేయించినట్లయితే ఆరోగ్యంగా తయారవుతారని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని 100% విజయవంతం చేద్దామని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్తలు, స్కూల్ టీచర్లు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో ఇంచార్జ్ డి ఎం అండ్ హెచ్ ఓ హనుమంత్ రావు, జెడ్పిసి ఈఓ రవి కుమార్, ఐసిడి ఎస్ పిడి హైమావతి, డిఈఓ వరలక్ష్మి, సమగ్ర శిక్షా ఏపిసి వెంకటరమణా రెడ్డి, డిసిహెచ్ ఎస్ ప్రభావతీ, బి సి, ఎస్ సి, ఎస్ టి సంక్షేమ అధికారులు రబ్బానీ బాషా, రాజ్యలక్ష్మి, మూర్తి లు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వి.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, ఎంహెచ్ ఓలు పాల్గొన్నారు.

# మినీ సెంటర్‌లను మెయిన్ సెంటర్‌గా మార్చాలి



**చిత్తూరు – సూర్య వాస్తవం:** మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ లుగా మార్చాలని రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో భాగంగా శనివారం చిత్తూరు కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో భారీ ధర్నా కొనసాగింది. వర్షంలో కూడా అంగన్వాడీలు ధర్నా కొనసాగించారు. ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షురాలు లలిత అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు అంగన్వాడి యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షకీలా లు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో 42 రోజులపాటు సమ్మె చేయడం సందర్భంగా అనేక హామీలు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సమ్మె సందర్భంగా అంగన్వాడీల శిబిరాల దగ్గరకు వచ్చి మేము అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేస్తామని మినీ అంగన్వాడీలను మెయిన్ సెంటర్ గా మారుస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని ఇప్పటివరకు అమలు చేయకపోవడం దారుణం అన్నారు. బకాయి బిల్లులు చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అరాచకం వలన ఆ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిన విషయంలో అంగన్వాడీలు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం బడ్జెట్లో కూడా అంగన్వాడీల ఊసే ఎత్తకపోవడం దారుణం అన్నారు. పక్క రాష్ట్రంలో లాగా మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చి వారికి పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రకరకాల అదనపు పనులతో ఇబ్బంది పడుతున్నామని యాపులను తగ్గించి ఒకే యాప్ పెట్టాలని డిమాండ్ చేశారు. మినీలను మెయిన్ వర్కర్ గా గుర్తించేంతవరకు పోరాటం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లాలోని అధికారులు కూడా వేధింపులు చేస్తున్నారని వాటిని మానుకొని అంగన్వాడీలపై పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. **జోరు వర్షంలోనూ కొనసాగిన ధర్నా :** కలెక్టరేట్ వద్ద మినీ అంగన్వాడీల సమస్యలపై ధర్నా చేస్తున్న సందర్భంగా భారీ వర్షం కురిసిన అంగన్వాడీలు వర్షంలోనూ ధర్నా కొనసాగించారు. భారీ ఎత్తున నినాదాలు చేశారు అనంతరం కలెక్టర్ కి ఐ సి డి ఎస్ పి డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ మీ సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేస్తామని పింఛన్ల సందర్భంగా ఎవరైనా అదనంగా డబ్బులు చెల్లించి ఉంటే వివరాలు ఇస్తే వాటిని తిరిగి చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రమీల, సరళ, అనిత, శోభ ఎర్రమ్మ, లీలావతి, మమత, విజయ, అనిత, ధనకోటి, షీలా, శ్యామలమ్మ లతో జిల్లాలోని పది ప్రాజెక్టుల నుంచి మినీ అంగన్వాడీలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధిపె సర్పంచులదే బాధ్యత



**పాలసముద్రం – సూర్య వాస్తవం:** గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి బాధ్యత సర్పంచ్ ల పైనే ఉందని ఎంపీడీవో మహేష్ రెడ్డి తెలిపారు.మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ల అభివృద్ధి పై 2025-2026 సంవత్సరానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసేందుకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల లోని గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనులను ఎంపిక చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ఇంతవరకు పెండింగ్లో ఉన్న అన్ని పనులపై సమీక్ష నిర్వహించి అధికారుల సహకారంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీలలో జరుగుతున్న పలు కార్యక్రమాలపై జరగబోయే అభివృద్ధి పనులపై సర్పంచులు కార్యదర్శులకు కల్పిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్డి రమేష్ బాబు,వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్, ఏపీవో మార్గనెట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మురళి, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొనారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు




**చిత్తూరు – సూర్య వాస్తవం:** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ పర్మనెంట్ కార్మికుల సమావేశం ఎం. విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఏఐటీయూసీ చిత్తూరు నియోజకవర్గ కార్యదర్శి దాసరి చంద్ర మాట్లాడుతూ ఏ వర్గం కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలన్నా పోరాటాలు చేయక తప్పదు అన్నారు. మున్సిపల్ పర్మినెంట్ పారిశుద్ధ్యం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ మరియు హెల్త్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లాలని సమావేశం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై రైతు సంఘాలు, ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు రమాదేవి, మణి, గోపీనాథ్, దామోదరం తో పాటు చిత్తూర్ మున్సిపల్ కార్పొరేషన్ పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయ్ కుమార్, దొరస్వామి, చంద్ర, వెంకటేష్, రాజా, మురుగన్, వడివేలు, బాలమురుగన్, రాజ్యలక్ష్మి, అరుణ వరలక్ష్మి, రాణి, నరసమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి



**ప్యాపిలి -సూర్య వాస్తవం :** నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం లో టీడీపీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా వర్తిస్తుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి తనయుడు రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతో శనివారం రోజున ప్యాపిలి పట్టణంలో మరియు ఏనుగుమరి గ్రామంలోటీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి నాయకులు,కార్యకర్తలు, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్చార్జ్తో ఆయన సమావేశం అయ్యారు. సభ్యత్వ నమోదు వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరించాలని చెప్పారు. కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు టిడిపి కార్యకర్తలు తదితరులకు తెలియజేశారు.

## పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాలు



**కడప - సూర్య వాస్తవం:** కడప నగరం లో ప్రముఖ కడప పెద్ద దర్గా ఎగ్జిబిషన్ గ్రౌండ్ సమీపంలో హోటల్ షాహిదర్బార్ ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి షాహి దర్బార్ హోటల్ అధినేత షేక్ మొహమ్మద్ ఆజం ప్రారంభించారు. ఇక్కడ పోయే వచ్చే వాళ్లకు హలీం షావర్మ అందుబాట్లో ఉంటుంది, ఎక్కడో ఎక్కడో రాష్ట్రాలనుండి జనం వస్తారు, హోటల్ షహీదర్బార్ టేస్టలను చూడాలని పెద్ద దర్గా లో పెట్టడం జరిగింది.

## జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్ష



**కడప - సూర్య వాస్తవం:** జి.శ్రీదేవి, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చాంబర్ నందు పోలీస్ అధికారులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్ మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14-12-2024 వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేవిధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీలో పలువురి చేరిక



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రొద్దుటూరు ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (టి ఎన్ టి యు సి) అనుబంధ సంఘం ప్రొద్దుటూరు ఆటో డ్రైవర్స్ దాదాపు 50 మంది శనివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండా రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఆదివారం మరి కొంతమంది టిడిపి పార్టీ సభ్యత్వాన్ని తీసుకుంటారని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆటో యూనియన్ ప్రెసిడెంట్ చెంద్రాయుడు, ఉపాధ్యక్షులు గురుమూర్తి, కార్యదర్శులు రెహమాన్, గురుమూర్తి, జయరాం రెడ్డి, బాలకృష్ణ, దాసు, కోశాధికారి ప్రసాద్, కమిటీ మెంబర్స్ చోటు, బాబు, అల్లా బకాష్, తదితరులు పాల్గొన్నారు.

## దీప్తి కళాశాల విద్యార్థి ప్రతిభ




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** శనివారం జరిగిన యువ ఉత్సవ్ - 2024 నందు దీప్తి జూనియర్ కాలేజీ విద్యార్థి పి. శ్రీ హర్షిత ఎలక్షన్ నందు డిస్ట్రిక్ట్ ఫస్ట్ సాధించిందని కళాశాల కరస్పాండెంట్ బాల సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ ఏ సుదర్శన్ రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని స్టేట్ లెవెల్ కు సెలెక్ట్ అయిందన్నారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థినిని వారితో పాటు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## పలాస కీర్తిని చాటుదాం




**పలాస - సూర్య వాస్తవం:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గ్రీన్ ఆర్మీ మరియు పలాస యూత్ అసోసియేషన్ సంయుక్తముగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 24 వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి సప్ప నవీన్ కుమార్ మాట్లాడుతూ పలాస జీడిపిక్క ఔన్నత్యాన్ని మరియు గుర్తును తెలియజేసే ప్రాంతంలో ఎటువంటి ప్రకటనలు గాని, ఫ్లెక్సీలు గాని తగిలించవద్దని కోరారు. గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పరిశుభ్రమైన పలాస దిశగా యువత, పురప్రజలు చేయి చేయి కలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఎస్. ఉమాశంకర్, శానిటరీ సూపర్వైజర్ సోమేశ్, పలాస వాసి దిలీప్, శంకర్ సెక్రెటరీ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆ నలుగురు ట్రస్ట్ సేవలకు గుర్తింపు



**పలాస - సూర్య వాస్తవం:** శ్రీకాకుళం జిల్లా మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో సరైన సమయానికి రక్తదాతలను అందిస్తూ, మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆ నలుగురు ట్రస్ట్ కు విశాఖ రత్న ఆధ్వర్యంలో జరిగే 2024 అవార్డులకు గాను "ఆ నలుగురు ట్రస్ట్" ను ఎంపిక చేశారు. శనివారం విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయం ఆడిటోరియం లో జరిగిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు సానా ఈశ్వరరావు, టెంక తేజేశ్వరరావు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో 17 మంది సమాజ సేవకులు, సినీ కళాకారులు గాను గుర్తించి అవార్డులను అందించారు. అందులో ఆ నలుగురు ట్రస్ట్ ఉండడం ఎంతో ఆనందకరమని ట్రస్ట్ వ్యవస్థాపకులు పిచ్చుక పాపారావు తో పాటు పలువురు ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## ట్రాఫిక్‌పై డీఎస్పీతో మున్సిపల్ కమిషనర్ భేటీ



**పలాస-సూర్య వాస్తవం:** శనివారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ నడిపేన రామారావు, కాశీబుగ్గ డి.ఎస్.పి వెంకట అప్పారావు తో సమావేశయ్యారు. ఈ సమావేశంలో పలాస మరియు కాశీబుగ్గ జంట పట్టణాల్లో గల స్థానిక ట్రాఫిక్ సమస్యల పైన, పట్టణంలో ఆక్రమణల తొలగింపుల పైన, పాత బస్టాండ్ దగ్గరలో గల మార్కెట్ పరిస్థితులు, కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి తదితర ప్రధాన కేంద్రాల అభివృద్ధి మరియు పోలీస్, మున్సిపల్ ఉమ్మడి కార్యాచరణ రూపకల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఎస్పీ తో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు పురపాలక సంఘ వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పుత్తా నరసింహారెడ్డిని కలిసిన సుబ్బారెడ్డి



**డోన్- సూర్య వాస్తవం:** శనివారం రోజున టీడీపీ సీనియర్ నాయకులు పుత్తా నరసింహారెడ్డి ని కడప జిల్లా, కమలాపురం లో వారి స్వగృహ మునందున మర్యాదపూర్వకంగా కలిసిన కమలాపురం నియోజకవర్గంలో జరిగే సమస్యలను అడిగి తెలుసుకున్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి . అదేవిధంగా కడప లో పలువురు టిడిపి నాయకులను కలవడం జరిగింది.

## మద్యం స్వాధీనం.. వ్యక్తి అరెస్టు

**సిద్ధవటం - సూర్యవాస్తవం:** సిద్దవటం మండలంలోని నిత్యపూజ కోన వద్ద శనివారం అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా 10 మద్యం బాటిళ్లు స్వాదీనం చేసుకుని వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం రావడంతో కడప స్పెషల్ స్క్వాడ్, సిద్దవటం ఎక్సైజ్ ఎస్సై అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో 10 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని వంతాటిపల్లి గ్రామానికి చెందిన టి. వెంకట సుబ్బయ్య ను అరెస్ట్ చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి జడ్జి ఎదుట హాజరు పరచగా రిమాండు ఆదేశించినట్లు సీఐ తెలిపారు.

## పిల్లల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** పిల్లల ఆరోగ్యమే దేశ సౌభాగ్యమని వైద్యాధికారి డాక్టర్ భరత్ నారాయణ తెలిపారు. శనివారం స్థానిక గిడ్డంగి వీధిలోని అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శనివారం నుండి ప్రతి శనివారం అంగన్వాడీ కేంద్రంలో 6 నెలలు మొదలుకొని 5సంవత్సరాల వరకు పుట్టుకతో వచ్చే లోపాలను మరియు ప్రతి గురువారం స్కూల్ ల నందు 1 వ తరగతి నుండి 5వ తరగతి వరకు గల పిల్లలలో బాల్యంలో వచ్చే వ్యాధులను, 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు గల పిల్లలలో కౌమార ఆరోగ్యం గురించి స్క్రీనింగ్ చేస్తారని, పుట్టుక లోపాలు అంటే పెదవి చీలిక, అంగిట్లో చీలిక, చిన్న తల, పెద్ద తల, సంక్రమిత కంటి పొర, సంక్రమిత గుండె జబ్బులు, నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు, అలాగే బాల్యం లో వచ్చే వ్యాధులు ఏవి అనగా చర్మ వ్యాధులు, చెవి సంభంధిత సమస్యలు, శ్వాస కోస వ్యాధులు, మూర్ఛ వ్యాధి, దంత సంబంధిత సమస్యలు, గుండె జబ్బులు మొదలగునవి, పిల్లల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం కావున మీ పిల్లలందరికి ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, అంగన్వాడీ సూపర్ వైజర్ లక్షుమ్మ, ఏ యన్ ఎం, ఆశ మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్నదానం




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** టిడిపి బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు 1000 మంది ఆహారం స్వీకరించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ తాను పరోపకారం చేయాలనే ఆలోచనతో అన్నదానం ఎంచుకున్నానని వివరించారు. చల్లా రవిశంకర్ యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, టైలర్ ప్రసాద్, సోమాపురం చక్రవర్తి, టైలర్ దస్తగిరి, ఏసునాథరెడ్డి, డ్రైవర్ భాష పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** స్థానిక రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం వసంతపేట మునిసిపల్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ పర్యవేక్షణలో 6, 7 తరగతుల విద్యార్థులకు పద్యపఠనం, 8, 9 తరగతుల విద్యార్థులకు మీకు వచ్చిన వన్యప్రాణి అంశంపై చిత్రరేఖనం, 105 తరగతి విద్యార్థులకు వాతావరణ కాలుష్యం అనే అంశాలపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రచయిత జింకా సుబ్రమణ్యం, విశ్రాంత హెడ్మాస్టర్ రాజ శేఖరరాజు, మరియు విశ్రాంత తెలుగు పండితులు వెంకటేశ్వర్లు, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. 84 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. విజేతలకు ఈనెల 20వ తేదీన బహుమతుల ప్రధానం చేస్తామని గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహేబ్ తెలిపారు. డ్రాయింగ్ టీచర్ సుభాష్, టీచర్ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు విద్యార్థినులకు బంగారు పతకాలు

**హిందూపురం టౌన్-సూర్య వాస్తవం:** శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ పైకి అత్యధిక ఉత్తీర్ణ సాధించిన ముగ్గురు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ బహుకరించి అభినందించారు.ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని ఎన్ ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రెస్సెస్ డే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో విద్య నభ్యసిస్తున్న టీ లత, ఉస్మా తస్మియా భాను అనే విద్యార్థినిలు పరీక్ష ఫలితాల్లో ఎస్కే యూనివర్సిటీలో ప్రథమ స్థానంలో నిలిచారు, ప్రెస్సెస్ డే వేడుకల్లో హిందూపురం ఉర్దూ భాష అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఏ సి టి ఓ గిరిధర్, సీనియర్ లెక్చలర్ డాక్టర్ శ్రీధర్, ఉర్దూ భాషా అభివృద్ధి సంఘం ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీక్ లు ముగ్గురు విద్యార్థిని లకు గోల్డ్ మెడల్స్ బహుకరించి అభినందించారు, మంచి క్రమశిక్షణతో పరీక్ష ఫలితాల్లో ఎస్కే యూనివర్సిటీ టాపర్ గా నిలవడం హర్షించదగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు, భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని గోల్డ్ మెడల్స్ దాతలు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి, డాక్టర్ శ్రీ లక్ష్మి, డి.ఎస్.పి కెవి మహేష్ , వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు, లెక్సలర్స్ రంగనాయకులు భోజప్పా, నుస్రత్, హసీనా తదితరులు పాల్గొన్నారు.





PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )